

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 4 మే 2025




# రేషన్‌కార్డుదారుల ఈకేవైసీకి రెండు నెలల గడువు పెంపు

**వెంటాడుతున్న సాంకేతిక సమస్యలు**

**జిల్లాలో ఇంకా ఈకేవైసీ పూర్తి కాని వారు లక్షా పదివేల మంది**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ నెల చివరి వరకు ఈ కేవైసీ చేసుకోవడానికి రేషన్ కార్డుదారులకు సమయమిచ్చింది. కొందరికి అవగాహన లేకపోవడం, వారు ఉంటున్న ప్రాంతాల నుంచి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ళటం తదితర కారణాలతో జిల్లాలో ఇంకా 1,10,000 రేషన్ కార్డుదారులు ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలల పాటు గడువు పెంచింది. ఆ లోపు ఈ కేవైసీ పూర్తి చేయాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులకు సూచించింది. కొంతమంది కార్డు దారులకు ఈ కేవైసీ పట్ల అవగాహన లేకపోవడంతో రేషన్ షాపులవద్దకు నిత్యావసర సరుకుల కోసం వెళ్ళినప్పు డు ఈకేవైసీ పెండింగ్ ఉందని తెలపడంతో నిరాశ నిస్పృహలతో వెనుతిరిగి వస్తున్నారు. కొంతమంది రేషన్ షాపుల యజమానులు వెంటనే వారికి ఈకేవైసీ చేస్తున్నారు. కొంత మంది తెల్ల రేషన్ కార్డుదారులు తదితర కారణాలవల్ల పక్క జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాలకు వలసలు పోయారని

మిగతా 2లో




# గంగమ్మగుడి పాలకవర్గంపై ఆశావాహులకు నిరాశే



**తాతయ్య గుంట గంగ జాతర నిర్వహణకు 15 మందితో ఉత్సవ కమిటీ**

**నాయకుల మధ్య కొరవడిన సమన్వయం**

**కలెక్టర్ నియమించిన గంగ జాతర ఉత్సవ కమిటీ చట్ట బద్ధమైనా..?**

**తిరుపతి, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** రాయలసీమ జిల్లాల్లో తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ జాతరకు ఓ ప్రత్యేకత ఉంది. ఈనెల 6వ తేదీ నుండి 14వరకు గంగమ్మ జాతర జరగనుంది. ఈ నేపథ్యంలో హడావుడిగా 15మందితో కూడిన పేర్లతో ఉత్సవకమిటీ పేరిట జాబితాను జిల్లా కలెక్టర్ శుక్రవారం విడుదల చేశారు. ఆ ఉత్సవకమిటీలో కూడా 80శాతం మందికిపైగా నామినేటెడ్ పదవులు పొందిన వారికే తిరిగి ఉత్సవ కమిటీలో పేర్లు పొందుపరచుకోవడంతో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.

**పాలకవర్గంపై ఆశలు పెట్టుకున్న వారందరికీ అడియాశే..** తిరుపతితాతయ్యగుంట గంగమ్మ జాతర మరో రెండు రోజుల్లో ప్రారంభం కానుంది. అంతలోపు గంగమ్మ

మిగతా 5లో

# నీట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు**



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** జిల్లా పరిధిలో ఆదివారం నిర్వహించనున్న నీట్ పరీక్షల సందర్భంగా, పరీక్షా కేంద్రాల వద్ద పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు చేసినట్టు జిల్లా ఎస్పీ ఓ ప్రకటనలో మణికంఠ చందోలు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పరీక్షా కేంద్రాలకు చేరేందుకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకున్నామని, అవసరమైన చోట్ల హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. పరీక్షలో పాల్గొనే విద్యార్థులు అన్ని నియమ నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా పరీక్ష రాసి తమ లక్ష్యాలను చేరుకోవాలని ఎస్పీ సూచించారు. విద్యార్థులు ఎన్‌టీఏ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకు న్న అడ్మిట్ కార్డ్ ప్రింటెడ్ కాపీని తీసుకొని పరీక్షా కేంద్రానికి రావాలని, పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందే చేరుకోవాలని, ఐడీ ప్రూఫ్‌గా ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, స్కూల్‌ఐడి తప్పనిసరిగా తీసుకురావాలని, ముఖ్యంగా నీలిరంగు బాల్ పాయింట్ పెన్ మాత్రమే అనుమతించబడుతుందని, ఫేస్‌మాస్క్ ధరించడం, సోషల్ డిస్టెన్స్ పాటించడం అవసరమని, అభ్యర్థులు తమ సాంప్రదాయ, సాంస్కృతిక, మత విశ్వాసానికి సంబంధించిన దుస్తులు ధరించిన అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి కనీసం రెండు గంటల ముందే రావాలని, దీని వలన పరీక్షకు భంగం కలగకుండా తనిఖీ చేయవచ్చన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు తీసుకురావడం నిషేధమని, పెద్ద కవర్లు, బ్యాగులు, చేతి గడియారాలు, జ్యువెలరీ వంటి వస్తువులు, తినుబండారాలు, నీల్ల బాటిల్ లేదా ఇతర జల పదార్థాలు అనుమతించబడవని, ఆలస్యంగా వచ్చే విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని, పరీక్షా కేంద్రానికి విద్యార్థులతో పాటు వచ్చే తల్లి దండ్రుల వాహనాలు ఇతర సౌకర్యార్థం పీవీకెన్ కాలేజీ మైదానంలో అనుమతించబడుతుం దని, పరీక్ష ముగిసే వరకు పీవీకెన్ సావిత్రమ్మ కాలేజీ పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని,పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ జరుగు తుందని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తు వెలకట్టలేనిది కనుక, సరైన విధంగా ప్రవర్తిం చాల్సిన అవసరం ఉందని సూచించారు.

# బాంబు దాడిలో గాయపడ్డ ఏనుగు మృతి

**ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యం వల్ల ఏనుగు మృతి**

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బోడబండ్ల వద్ద గత నెలలో అడవిలో బాంబును ఓ ఏనుగు నమలడంతో తీవ్ర రక్తగాయాలు కావడంతో గత నెలలో ఫారెస్ట్ అధికారులు బోడుపండ్ల అడవిలో ఎంత వెతికిన కనపడకపోవడంతో శనివారం

మిగతా 2లో



# పథకం ప్రకారమే గురుమూర్తి హత్య

- నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు
- నాయుడుపేట మండలం ద్వారకాపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం హత్యని తేల్చిన పోలీసులు
- ముద్దాయిలుగా అదే గ్రామానికి చెందిన మల్లి చందుకుమార్, శ్రీనివాసులు, శరత్, యనమల సాయిలు
- టాటా దోస్త్ వాహనంతో గురుమూర్తిని ఢీ కొట్టి హత్య చేసిన దుండగులు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పరిశ్రమలలో ఆదిపత్యం కోసం ఇరువర్గాల మధ్య ఏర్పడిన వివాదం ఒక నిండుప్రాణాన్ని బలికొనింది. హత్యచేసి ఆ హత్యను ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించిన మిస్టరీ ఘటనను పోలీసులు చాకచక్యంగా చేధించారు. శనివారం ఈ హత్యా ఘటనపై నాయుడుపేట పోలీస్ డివిజన్ కార్యాలయంలో డీఎస్పీ చెంచుబాబు మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. గత నెల 27వ తేదీ రాత్రి అత్తివరం గ్రామానికి చెందిన ఎల్లు గురుమూర్తి, అదే గ్రామానికి చెందిన అనీల్‌రెడ్డితో కలిసి నాయుడుపేట నుంచి స్వగ్రామానికి మోటార్ సైకిల్‌పై వెళుతున్నాడు. ఈ విషయమై ముందుగా పసిగట్టి కాపుకాచి ఉన్న అత్తివరం గ్రామానికి చెందిన మల్లి చందుకుమార్ అతని సమీప బంధువులు మల్లి శ్రీనివాసులు, మల్లి శరత్, నెల్లూరుకు చెందిన యనమల సాయిలు పథకాన్ని రూపించుకున్నారన్నారు. ప్రమాదం మాటున హత్య చేసేందుకు గురుమూర్తి

మిగతా 2లో



## బాంబు దాడిలో గాయపడ్డ ఏనుగు మృతి

(మొదటిపేజీ తరువాయి)

మొగిలి గ్రామ సమీపంలోని గౌని చెరువు వద్ద గున్న ఏనుగు మృతి. సుమారు కాలంలో నాలు ఏనుగులు ఇంతకుముందు మృతిచెందడం ఫారెస్ట్ అధికారులు . నిర్లక్ష్యం వల్ల చచ్చిపోతున్నాయ్ చెందిన ఏనుగును స్థానికులు గుర్తించి ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఫారెస్టు అధికారులు వెటర్నరీ డాక్టర్ పోస్టుమార్టం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

## ఐపీ కుటుంబాలకు వైద్యం అందేలా చూడండి

### ఐఎన్టియుసికి డాక్టర్ శ్యాంబాబు సూచన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** దాదాపు నాలుగు లక్షల ఇన్స్యూర్ పర్సన్స్‌కు సంబంధించిన 20 లక్షల మందికి మెరుగైన వైద్య సేవలు అందేలాచూడాలని ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్టియుసి) అధ్యక్ష కార్యదర్శులకు ఈఎస్ఐ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ ఎం.శ్యాంబాబు సూచించారు. శనివారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయపు సమీపంలోని యూత్ హాస్టల్ నందు ఐఎన్టియుసి




ఆవిర్భావ దినోత్సవం వేడుకలు యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లేబూరు రత్నకుమార్,ఆర్. మురళీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్యక్రమంలో భాగంగా మొదటగా స్థానిక ఆర్టీసీ బస్ స్టేషన్ సమీపంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి యూనియన్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి పీలేరు ఆటో యూనియన్ అధ్యక్షుడు బోధేషా ఆధ్వర్యంలో నాయకులతో కలిసి యూత్ హాస్టల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం 50 మంది ఆటో డ్రైవర్లకు పీలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీపురం రామ్మూర్తి చేతుల మీదుగా యూనిఫామ్లను పంపిణీ చేశారు. అలాగే శ్రమశక్తి సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం తిరుపతి అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఎస్.చిన్న లాలప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పంపించిన కార్డును 3,000 మంది కార్మికులకు ఐఎన్‌టియుసి తరఫున పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ఇదే విధంగా ఇంకా ఎక్కువమందికి అందేలా చూడాలని ఆయన సూచించారు. అనంతరం ఐఎన్టియుసి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ.. కచ్చితంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అన్ ఆర్గనైజ్డ్ సెక్టార్స్ కార్మికులకు సైతం ఈఎస్ఐ వసతులు కల్పించేలా కృషి చేస్తామన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం కూడా పార్లమెంటులో ఈ బిల్లుపై పాస్ చేయడం జరిగిందన్నారు. అయితే అది ఇప్పటివరకు అమలు కాలేదని, ఈ విషయంపై ఐఎన్టీయూసీ తరపున తాము ప్రభుత్వాలపై పోరాడి కచ్చితంగా అమలు అయ్యే విధంగా కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అమరావతి సర్కిల్ ఎస్బిఐ స్టాఫ్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెవిఎస్ఎన్ మూర్తి, ఐఎన్టియుసి ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 327 (విజయవాడ) స్టేట్ సెక్రటరీ జనరల్ ఎంవి. రాఘవరెడ్డి, తిరుపతి చిత్తూరు అన్నమయ్య ఉమ్మడి జిల్లాల మహిళా అధ్యక్షురాలు ఎస్.నౌ హిర, తిరుపతి చిత్తూరు అన్నమయ్య జిల్లాల ఉపాధ్యక్షుడు ఎం.షఫీయుల్లా, అలాగే ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఐఎన్టియుసి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపన, యువత ఉపాధికి

## పరిశ్రమల అధికారులు కృషి చేయాలి : కలెక్టర్

**తిరుపతి బ్యూరో ,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పెద్దపీట వేస్తోందని, నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమల్లో యువతకు మెరుగైన ఉపాధి కల్పించేలా పరిశ్రమల శాఖ అధికారులు కృషి చేయాలని, పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు సక్రమంగా అమలు అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు




తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు పరిశ్రమల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి) సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ విధానంలో ఏప్రిల్ 2025 నుండి 240 పరిశ్రమలకు గాను 212అనుమతులు ఇచ్చామని మరో 28 పరిశీలనలో ఉన్నాయన్నారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 31పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ.1.51కోట్లు అందించడానికి ఆమోదం తెలిపామని అన్నారు. పెట్టుబడి సబ్సిడీ 3, విద్యుత్ సబ్సిడీ 14, వడ్డీ రాయితీ 14 యూనిట్లకు ఆమోదం తెలిపారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ప్రింటింగ్ క్లస్టర్, తిరుపతి, కలంకారీ క్లస్టర్, శ్రీకాళహస్తి, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్, ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి నందు ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించి వేగవంతం చేయాలన్నారు. అధికారులు వివరిస్తూ నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ మరియు ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి రాష్ట్ర స్థాయి ఆమోదం పొంది ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపామని తెలిపారు. పరిశ్రమలకు సంబందించిన అనుమతులు వివిధ శాఖల అధికారుల వద్ద ఉన్న పెండింగ్ అంశాలు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఏపిఐఐసి ద్వారా భూమి కేటాయించబడిన పరిశ్రమలు వివిధ దశలలో ఉన్నాయని, ఇంకా ప్రారంభించని వాటిని త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కే పి సుధాకర్, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి విజయ భరత్ రెడ్డి, జోనల్ మేనేజర్ తిరుపతి స్పెషల్ ప్రాజెక్ట్ జోన్ యల్. శివకుమార్, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ రామకృష్ణ రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య, సంఘీక సంక్షేమ శాఖా అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, ఆర్.టి.ఓ మురళి మోహన్, తదితర అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారుల ఈకేవైసీకి రెండు నెలల గడువు పెంపు

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు చెబుతున్నారు.

**జూన్ నెలాఖరు వరకు గడువు...**



రేషన్ కార్డుల అప్డేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈకేవైసీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీంతో జిల్లా వ్యాప్తంగా 16 లక్షల 80 వేల 407 మంది రేషన్ కార్డుల్లో సభ్యులుగా ఉన్నారు. వారిలో ఇప్పటివరకు 15 లక్షల 70 వేల మందికి ఈ కేవైసీ పూర్తి అయింది. గత నెలాఖరు వరకు ఈ కేవైసీ చేసుకొని వారు జిల్లా వ్యాప్తంగా 1,10,000 మంది ఉన్నట్లు అధికారుల సర్వేలో తేలింది. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ఈ కేవైసీ చేయించుకొని వారు 20,000 మంది దాకా ఉన్నారు. పిల్లలకు ఆధార్ అప్డేషన్ మొదట్లో తల్లిదండ్రుల పేరిట ఆధార్ తీసుకుని ఉంటారు. ప్రస్తుతం ఐదు సంవత్సరాల వయసు వచ్చిన వారందరికీ ఆధార్ అప్డేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఐదేళ్లలోపు పిల్లల ఆధార్ కార్డుల్లో తప్పు ఒప్పులు ఉండటం, పిల్లల ఆధార్ కార్డులకు అప్పట్లో తల్లిదండ్రుల వేలిముద్రలు వేయటం, ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన వారు ఉండటంవల్ల ఇప్పటికీ జిల్లా వ్యాప్తంగా ఐదు వయసు కలిగిన వారు సుమారు 20,000 వేల మంది ఈ కేవైసీ చేయించు కోవాల్సింది. ఇకపోతే 80 సంవత్సరాలకు పైబడిన వారు సుమారు 6000 మంది దాకా ఈ కేవైసీ చేయించుకోనట్లు పౌరసరఫరాల శాఖ అధికారుల నివేదికల్లో తేలింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం 20 సంవత్సరాలకు పైబడిన వారికి ఈకేవైసీ చేయించుకోవడంలో సడలింపు ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. ఏమైనా తిరుపతి జిల్లాలో ఈ కేవైసీ పట్ల రేషన్ కార్డుదారులలో అవగాహన లేకపోవడం, ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ళటం, ఈ కేవైసీ మిషన్లలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తటం వంటి కారణాలవల్ల 100% ఈ కేవైసీ జిల్లాలో పూర్తి కాదనే చెప్పవచ్చు.

**ఈకేవైసీతో తేలనున్న బోగస్ కార్డులు...** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు పూనుకున్నారు. దీంతో ఈ కేవైసీ ప్రక్రియ కు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గత వైసీపీ ప్రభుత్వంలో రేషన్ బియ్యం పక్కదారి పట్టడంతో పాటు నకిలీ రేషన్ కార్డులు ఎక్కువగా ఉన్నాయనే ఆరోపణలు కూటమి ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఏది ఏమైనా ఈ కేవైసీ ప్రక్రియ 100% పూర్తి అయితే జిల్లావ్యాప్తంగా భోగస్ కార్డులు బయటపడే అవకాశం ఉంది.

**త్వరలో కొత్త రేషన్ కార్డులు...** ఈకేవైసీ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే కూటమి ప్రభుత్వం మరో నాలుగు నెలల్లో కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఫోటో తో కూడిన రేషన్ కార్డులు ఉండటంతో వాటిని తొలగించి వాటి స్థానంలో అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నారు.

**వచ్చేనెల నుండి కందిపప్పు, రాగులు పంపిణీ...** జిల్లా వ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డుదారులకు జూన్ నెల నుండి బియ్యం, చెక్కరతో పాటు కందిపప్పు, రాగులు ఇవ్వనున్నారు.

### జూన్ 30 వరకు గడువు పెంపు

తెల్ల రేషన్ కార్డుదారులు ఎవరైనా ఈ కేవైసీ నమోదు చేసుకోని వారికి రాష్ట్ర ప్రభుత్వం జూన్ 30వ తేదీ వరకు గడువు పెంచారు. ఇప్పటికైనా జిల్లావ్యాప్తంగా ఈ కేవైసీ చేసుకోని రేషన్ కార్డుదారులందరూ ఈ కేవైసీ చేసుకోవాలి.



**శేషాచలం రాజు**
**తిరుపతి జిల్లా పౌరసరఫరాల అధికారి.**

## వృద్ధాశ్రమంలో బట్టలు పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని శ్రీ సాయిరాం వృద్ధాశ్రమంలో శనివారం రోటరీ వెస్ట్‌క్లబ్ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు బట్టలు పంపిణీ చేశారు. అసిస్టెంట్ గవర్నర్ వాసు గౌడ్ కుమార్తె కోడూరు అనీలా జ్ఞాపకార్థం వృద్ధాశ్రమంలో వృద్ధులకు బట్టలను పంపిణీ చేసి, అన్నదానం నిర్వహించారు. పేద ప్రజలకు రోటరీ వెస్ట్ క్లబ్ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రొటేరియన్లు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, నాసిన నాగులు కంటి రామ్మోహనరావు, బండి ధనుంజయ రెడ్డి, దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి, తాళ్లూరి శ్రీనివాసులు, సి రామ్మోహన్, పాదర్తి ప్రసాద్, బుజిగెందర్ రావు, బలరామిరెడ్డి, సేగు శ్రీనివాసులు, కాందాటి రాఘవరెడ్డి, కళ్యాణి పాల్గొన్నారు.




## పథకం ప్రకారమే గురుమూర్తి హత్య

(మొదటిపేజీ తరువాయి)

వెళుతున్న బైక్ వెనకాలే చందు నెలముందు నూతనంగా కొనుగోలు చేసిన అశోక్ లైలాండ్ దోస్త్ వాహనాన్ని తీసుకుని గురుమూర్తిని ఢీకొనేందుకు తీసుకువెళ్లారు. కోనేటిరాజుపాళెం దాటిన తర్వాత ద్వారకాపురం మలుపు రహదారిపై దోస్త్ వాహనం లైట్లు ఆపేసి వేగంగా వెళ్లి బైక్‌ను ఢీకొన్నారు. దీంతో బైక్ నడుపుతున్న అనీల్‌రెడ్డి బైక్‌తో పాటు రోడ్డుపక్కగా పడిపోగా గురుమూర్తి దోస్త్ వాహనం అద్దాలమీద పడి అక్కడి నుంచి వాహనం కింద ఇరుక్కున్నాడు. అప్పటికీ వాహనం నిలుపకుండా వేతంగా తీసుకువెళ్లి సుమారు కిలోమీటర్ దూరం వెళ్లి వాహనాన్ని నిలిపి వేసి అక్కడి నుంచి పరారైయ్యారు. సమాచారం తెలుసుకున్న గురుమూర్తి కుమారుడు ఎల్లు గురుతేజ సంఘటన స్థలానికి చేరుకుని వాహనం కింద ఇరుక్కుని తీవ్రగాయాలతో ఉన్న గురుమూర్తిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గురుమూర్తి కుమారుడు గురుతేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కొన్నేళ్ల క్రితం ఓజిలి మండలం అత్తివరం గ్రామంలో పరిశ్రమలు స్థాపించడంతో పరిశ్రమలలో పనుల విషయమై ఆదిపత్య పోరు మొదలైంది. ఈ క్రమంలో గురుమూర్తికి గ్రామంలోని మరో వర్గానికి గత కొన్నేళ్లుగా విభేధాలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో గురుమూర్తి అనేక ఇబ్బందులకు గురిచేశాడని కక్ష్య కట్టి ప్రమాదం మాటున హత్య చేసేందుకు పథకం పన్నారు. గ్రామానికి చెందిన మల్లి చందుకుమార్, మల్లి శ్రీనివాసులు, మల్లి శరత్‌లు నెల్లూరుకు చెందిన సాయిలు ఈనెల 27వ తేదీ రాత్రి గస్తీ కాసి మోటార్ సైకిల్‌పై వెళుతున్న అనీల్‌రెడ్డి, గురుమూర్తిలను దోస్త్ వాహనంతో ఢీకొట్టి హత్య చేసి పరారైయ్యారు. ఈ కేసు దర్యాప్తు వేగవంతం చేసిన పోలీసులు చాకచక్యంగా మిస్టరీ హత్యను చేధించి నిందితులతో పాటు హత్యకు ఉపయోగించిన దోస్త్ వాహనం, మోటార్ బైక్, స్క్రూడైవర్, వాహన విక్రయ అగ్రిమెంట్ కాగితాలు, మూడు మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టుకు హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినున్నట్లు డీఎస్పీ వెల్లడించారు. ఇంకా ఈ కేసును పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని ఈ కేసుకు సంబంధించి ఇంకెవరైనా ఉన్నట్లు డీఎస్పీ వెల్లడించారు. డీఎస్పీ వెంట సీఐ బాబి, ఎస్సై దారం ఆదిలక్ష్మి,పోలీస్ సిబ్బంది రామ్మోహన్‌రాజు, దయాకర్, వెంకటస్వామి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ప్రభుత్వ విప్‌ను సన్మానించిన మాజీ ఎంపీపీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం.థామస్‌ను మాజీ ఎంపీపీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాది రాజు జనార్దన్ రాజు వారి తనయుడు మాదిరాజు మురళి కృష్ణంరాజు ఘనంగా సన్మానించారు. అనంతరం అమ్మపల్లి పంచాయతీలో జరుగుతున్న మహాభారత ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, బీసీ సెల్ నాయకులు రవి యాదవ్, భూపతి, జయశంకర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పత్రికా స్వేచ్ఛను కాపాడుకుందాం

**గూడూరు, మేజర్‌న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పత్రికాస్వేచ్ఛను హరించకుండా పటిష్ట మైన చట్టాలు రూపొందించి అమలు చేయాల ని గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసి యేషన్ విజప్తి చేసింది. శనివారం ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని పురస్కరించుకుని గూడూరు పట్టణంలోని ప్రధాన పోస్టల్ కార్యా లయం ఎదుట ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వానికి ప్రజలకు నడుమ వారధులుగా ఉంటూ యధార్థాలను ప్రచురిస్తున్న విలేకరులపై దాడులు అధికమ య్యాయని విలేకరుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాబు మోహన్‌దాస్, మనోహర్ రెడ్డి, సంస్థ సభ్యులు భవానీ ప్రసాద్, ఎల్సీఎన్. రఫీ, జీపీఎండబ్ల్యూఏ చిల్లకూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు మోహన్ రావు, నందవరం శ్రీనివాసమూర్తి, కోశాధికారి శివరామ్, ఉపాధ్యక్షు లు మస్తాన్, శీను, మంగల్పూరి శ్రీనివాసులు, చిట్టేటి నిరంజన్, దానం నర్సింగరావు, బట్ట్ని జనార్దన్, కె మాధవరావు, అలిమిలి సురేష్ పాల్గొన్నారు.



## తీరంలో ఈదురు గాలులు.. అలజడి

**వాకాడు మేజర్ న్యూస్:** గత నాలుగు రోజులుగా వాతావరణంలో చోటు చేసకుంటున్న పలు మార్పుల కారణంగా శనివారం వాకాడు మండలం తూపిలిపాళెం సముద్ర తీరంలో ఈదురు గాలులతోపాటు అలజడి ఏర్ప డింది. సముద్రంలో సాధారణ సమయాల్లో కన్నా ప్రస్తుతం అలల ఉధృతి పెరిగింది. గత రెండు వారాలుగా వేసవి సెలవులు కావడంతో బీచికి పర్యాటకులు బాగా పెరిగింది ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. నల్లని కారుమబ్బులు, ఈదురు గాలులు, అలల ఉధృతి కా రణంగా తీరంలో ఇసుక రవ్వలు మొహంపై విపరీతంగా పడుతుండడంతో పర్యాటకులు కొంత వరకు వెనుతిరిగి వెళ్ళారు. అలాగే ప్రస్తుతం వేట విరామం కొనసాగుతుండడంతో మత్స్యకారులు అందరు ఇంటికే పరిమితమయ్యారు. ఫలితంగా మత్స్యకారులకు వేటలో నష్టంతో పాటు కొంత అలల ఉధృతిని తప్పించుకున్నారు.



## సప్తవర్ణ శోభితం కోదండరాముని పుష్పయాగం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కోదండరామస్వామివారి ఆలయంలో శనివారం





పుష్పయాగ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామివారి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు ఆలయంలోని ఊంజల మండపంలో అర్చకుల వేదమంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ పుష్పయాగం వైభవంగా జరిగింది. తులసి, చామంతి, గన్నేరు, మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, రోజా, తామర, కలువ, మొగలిరేకులు వంటి 12 రకాల పూలు, ఆరు రకాల ఆకులు కలిపి మొత్తం 3 టన్నుల పుష్పాలతో స్వామి, అమ్మవార్లకు యాగం నిర్వహిం చారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి దాతలు 3 టన్నుల పుష్పాలను విరాళంగా అందించారు. ఆద్యంతం శోభాయమానంగా సాగిన ఈ పుష్పయాగ మహోత్స వాన్ని చూసి భక్తులు తన్మయత్వం చెందారు. శ్రీరాముని జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయంలో పుష్పయాగం చేపట్టారు. మొదటగా అర్చకులు 108 సార్లు విష్ణుగాయత్రి మంత్రాన్ని పఠించి పుష్పాలకు అధిపతి అయిన పుల్లుడు అనే దేవున్ని ప్రసన్నం చేసుకున్నారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని అర్చకులు తెలిపారు. పుష్పయాగం అనంతరం రాత్రి 7 నుంచి సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామి వారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో బి. నాగరత్న, గార్డెన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఏఈఓ రవి, సూపరింటెండెంట్ ముని శంకర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నాబార్డ్ పథకంలో ఆర్‌డిఎఫ్ నిధులు మంజూరు

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం పరిధిలో లింక్ రోడ్లకు 3కోట్ల రూపాయల నాబార్డ్–ఆర్‌డిఎఫ్ కింద నిధులు మంజూరు చేసినట్లు ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని చిల్లకూరు మండలం లింగవరం నుండి నర్రావారిపాలెం వరకు తారు రోడ్డు నిర్మాణానికి 2కోట్ల రూపాయులు మంజూరు చేశారని తెలిపారు. కోట మండలం సిద్దవరం ఆర్‌అండ్‌బి రోడ్ నుండి తూర్పుకనుపూరు గ్రామం వరకు తారు నిర్మాణానికి 1కోటి రూపాయలు మంజూరు చేశారన్నారు. గత ప్రభుత్వం ఎన్నో



అప్పులను చూపించినప్పటికీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పలు సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి కార్యక్రమలను అమలు పరుస్తుందన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియో జకవర్గంలో ఉపాధి హామీ నిధుల కింద కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు నిర్మాణం చేసినట్లు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ప్రధాన మంత్రికి, ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులైన అందరికీ టీడీఆర్ బాండ్లు పంపిణీ చేస్తున్నాం

### 38 మందికి టిడిఆర్ బాండ్లు అందజేసిన కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పో యిన వారిలో అర్హులైన వారికి టీడీఆర్ బాండ్లు పంపిణీ చేస్తున్నా మని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అన్నారు. నగరపాలక సంస్థ కార్యా లయంలో జరుగుతున్న టిడిఆర్ మేళాలో అర్హత పొందిన 38 మందికి శనివారం సాయంత్రం టిడిఆర్ బాండ్లను కమిషనర్ అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ నగరం లో మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరిని ఆన్లైన్ చేసి అర్హులైన వారికి టీడీఆర్ బాండ్లు ఇచ్చేందుకు మేళా నిర్వహిస్తున్నామ న్నారు. 556 మందికి టిడిఆర్ బాండ్లు ఇవ్వాల్సి ఉండగా 239 మంది అర్హులను గుర్తించి టిడిఆర్ బాండ్ల కమిటీ ఆమోదం తెలిపిందని అన్నారు. ఇందులో మొదట 27 మందికి, శనివారం 38 మందికి మొత్తం 65 మందికి టిడిఆర్ బాండ్లు అందజేశామన్నారు. 174 మంది నగరపాలక సంస్థ కు గిఫ్ట్ డీడ్ ఇవ్వగానే, వారికి టీడీఆర్ బాండ్లు ఇస్తామని అన్నారు. సోమవారం కమిటీ సమావేశమై 85 మంది దరఖాస్తులను పరిశీలించి అనుమతులు మంజూరు చేయనున్నామని తెలిపారు. కాగా 172 మందికి షార్ట్ ఫాల్ ఇచ్చామని, ఇంకా 60 మందిని తమ ప్లానింగ్ సెక్రటరీ గుర్తించే పనిలో ఉన్నారని తెలిపారు. భూములు కోల్పోయిన వారు టిడిఆర్ మేళాకు వచ్చి తమ పత్రాలు అందించి ఆన్లైన్ చేసుకోవాలని కమిషనర్ తెలిపారు. టిడిఆర్ బాండ్లు పంపిణీలో డిసిపి మహా పాత్ర, ఏసీపిలు బాలాజి, మూర్తి ఉన్నారు.





## దౌర్జన్యంగా మా పొలాన్ని లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:**

మండల పరిధిలోని మర్లపల్లి గ్రామంలో లేట్ వెంకటేష్ కుమార్తెలు పెద్ద రెడ్డమ్మ చిన్న రెడ్డమ్మ రత్నమ్మ చిన్న పాప కళావతి లక్ష్మిలు శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ కులమైన మాపై అగ్రవర్ణ కులాలకు చెందినవారు దౌర్జన్యంగా మాభూమి లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నార న్నారు. మా పొలం సర్వేనెంబర్ 285/5లో ఒక ఎకరా 70 సెంట్లు కలదని మా పూర్వీకుల నుండి ఇప్పటివరకు మేము చెనికాయ ఉలవల పంటలను సాగు చేస్తున్నామని ఇప్పుడు మాపక్క పొలంలో ఉన్న శేఖర్ చందులు దౌర్జన్యంగా మా పొలాన్ని ఆక్రమించుకోవటానికి చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రెవిన్యూ అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

# క్రీడాకారుల జీవిత భద్రతకు కూటమి భరోసా : శాప్ ఛైర్మన్

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** క్రీడల్లో గెలుపోటములు సర్వసాధా రణమని, కానీ క్రీడల కారణంగా క్రీడాకారుడికి చేకూరే శారీరక, మానసిక స్థైర్యం అసాధారణమని శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు పేర్కొన్నారు. తిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన వార్షిక ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న 400 మంది క్రీడాకారులకు శనివారం ఆయన చేతులు మీదుగా క్రీడా సామగ్రిని అందజేశారు. శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ గతంలో మెడల్స్ సాధించిన క్రీడాకారులకు సైతం వారి భవిష్యత్తుపట్ల అభద్రతా భావం ఉండేదని, కానీ నేడు ఆ పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో లేదన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు క్రీడాకారులకు జీవిత భద్రతను కల్పిస్తూ ప్రభుత్వ కొలువుల్లో రాతపరీక్ష లేకుండా సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి ఇకపై ఏ నోటిఫికేషన్ విడుదలైనా రాత పరీక్ష లేకుండా క్రీడాకారులు సాధించిన మెడల్స్, వారి ప్రతిభ ఆధారంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. 35 ఏళ్ల క్రితం పలువురు క్రీడాకారులు రాతపరీక్ష లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ దృష్టికి తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి 35 ఏళ్ల క్రీడాకారుల కలను 35రోజుల్లోనే సాకారం చేశామన్నారు. రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలిచే క్రీడాకారుడికి గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో స్పోర్ట్స్ కోటా కింద 3శాతం హారిజంటల్ రిజర్వేషన్ విధానాన్ని తీసుకొచ్చామన్నారు. స్పోర్ట్స్ కోటా కింద 3శాతం హారి జాంటల్ రిజర్వేషన్ అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు.



దీని కారణంగా ఇటీవల ప్రకటించిన మెగా డీఎస్సీలో రాష్ట్రవ్యాప్తంగా 421 మంది క్రీడాకారులకు ఉద్యోగ భద్రత లభిస్తుందని వివరించా రు. దేశ గౌరవాన్ని, రాష్ట్ర గౌరవాన్ని పెంపొందించే క్రీడాకారులకు సముచితస్థానం కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని భావిస్తూ సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. క్రీడలు, క్రీడా కారుల పట్ల సీఎం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. ముఖ్యంగా క్రీడా కారులకు రాష్ట్రవ్యాప్తంగా అత్యుత్తమ క్రీడావసతులను కల్పించేందుకు క్రీడావసతులను కల్పించేందుకు క్రీడాప్రాధికార సంస్థ కృషి చేస్తుంద న్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడల పట్ల ఆసక్తి ఉన్నవారి కోసం క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తు న్నామన్నారు. అలాగే శాప్ కల్పిస్తున్న క్రీడాసదుపాయాలను సద్వి నియోగం చేసుకుని క్రీడాకారులు మరింత మెరుగ్గా రాణించి క్రీడల్లో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, చిత్తూరు జిల్లాల డీఎస్డీఓలు సయ్యద్ సాహెబ్, బాలాజీ, టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్, శాప్ కోచ్‌లు, డీఎస్ఏ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీ వి నాయుడు జన్మదినం వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మాజీ శాసన సభ్యులు ఎస్సి వి నాయుడు జన్మదినం వేడుకలు ఎస్సి వి అభిమానులు మధ్య ఘనంగా జరిగాయి. తిరుపతి, శ్రీకాళహస్తి. వెంకటగిరి. సూళ్లూరుపేట. సత్యవేడు నియోజకవర్గాలు నుండి ఎస్సీవి నాయుడు అభిమానులు వేలాది మంది జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణం పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్సి వి నాయుడు 70 వ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎస్సి వి యూత్ ఆధ్వర్యంలో జన్మదినం కేకులును ఏర్పాటు చేసి ఆనందోత్సాహాలతో జన్మ దినాన్ని నిర్వహించారు. పార్టీలకు అతీతంగా శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి, సూళ్లూరుపేట, తిరుపతి నియోజక వర్గాలకు చెందిన వివిధ పార్టీలు నాయకులు కార్యకర్తలు ఎస్సి వి నాయుడును కలిసి జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు స్కిట్ మాజీ చైర్మన్ గురు దశ రదన్, దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో భారీ జన్మదినం కేక్‌ను ఏర్పాటు చేసి కట్ చేయించారు. గజ పూల మాలతో సత్కరించి పూల కిరీటాన్ని అలంకరించి జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సి వి నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఎస్సీ వీ యూత్ ఎస్సీ సెల్ నాయకులు ఈ ర్ల కిషోర్ ఆధ్వర్యంలో యువ నాయకులు ఏర్పాటు చేసిన జన్మదినం కేక్ ను ఎస్సీ వీ నాయుడు కట్ చేశారు. భారీ గజమాలతో ఎస్సీ వీ నాయుడును సత్కరించారు. తొట్టంబేడు మండలం కొనత నేరి సర్పంచ్ గాలి బాలాజీ నాయుడు, మాజీ సర్పంచ్ హరి నాయుడు ఆధ్వర్యంలో మండలం నాయకులు జన్మదినం కేకును ఏర్పాటు చేసి ఎస్సి వి నాయుడు చే కట్ చేయించారు. గజ పుష్పమాలతో పాటు ఆకర్షణీయమైన తల పాక ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించి జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ వీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానంగా తీసుకువచ్చిన జన్మదినం కేక్ లును ఎస్సి వి నాయుడు కట్ చేసి, ఆనందోత్సా హాలు నడుమ జన్మదినం వేడుకలు నిర్వ హించుకుంటూ నాయకులకు. కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. వివిధ ప్రాంతాలు విచ్చేసిన నాయకులు పుష్ప మాలలు, పుష్ప గుచ్చాలు, శాలువాలుతో ఎస్సి వి నాయుడును ఘనంగా సత్కరించి జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సి వి యూత్ నాయకులు మోగరాల గణేష్, హరి నాయుడు తదితరులు ప్రముఖ చిత్ర కారుడిచే రూపొందించిన ఎస్సి వి చిత్రాన్ని బహుకరించారు. పార్టీ నాయకులు వివిధ ఆలయాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను తీసుకొచ్చి ఎస్సీ వీ నాయుడుకు అందజేశారు. పలువురు వామపక్ష పార్టీలు నాయకులు ఎస్సి వికి జన్మదినం శుభాకాంక్షలు చెప్పారు. పలువురు ప్రముఖులు ఎస్సీ వీ నాయుడుకు చరవాణిలో జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీలకు అతీతంగా నాయకులు. కార్యకర్తలు రావడంతో ఎస్సి వి నాయుడు స్వగృహం వద్ద సందడి చోటుచేసుకుని ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఢిల్లీ ప్రతాప్ నాయుడు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి అంబేద్కర్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీబీ నాయుడు తనయుడు ఎస్సీబీ దిలీప్ నాయుడు హాజరై వాహనదారులకు. పేదలకు అన్నదాన సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.







## విద్యా, ఉద్యోగాలలో క్రీడాకారులకు 3% శాతం రిజర్వేషన్..

### - 35 ఏళ్ల క్రీడాకారుల కలను 35 రోజుల్లోనే నెరవేర్చాం

### - శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు

**తిరుపతి, మేజర్ న్యూస్:** టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే క్రీడాకారులకు విద్య ఉద్యోగాలలో మూడు శాతం రిజర్వేషన్ కల్పించారని రాష్ట్ర క్రీడా ప్రాణాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. శనివారం శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్వహించిన సమ్మర్ క్యాంపు క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని ముఖ్యఅతిథిగా విచ్చేసిన షాప్ చైర్మన్ రవి నాయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సర్వసాధారణమని, కానీ క్రీడల కారణంగా క్రీడాకారుడికి చేకూరే శారీరక, మానసిక స్థైర్యం అసాధారణమని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. గతంలో మెడల్స్ సాధించిన క్రీడాకారులకు సైతం వారి భవిష్యత్తు పట్ల అభద్రతా భావం ఉండేదని, కానీ నేడు ఆ పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో లేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు క్రీడాకారులకు జీవిత భద్రతను కల్పిస్తూ ప్రభుత్వ కొలువుల్లో రాతపరీక్ష లేకుండా సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి ఇకపై ఏ నోటిఫికేషన్ విడుదలైనా రాత పరీక్ష లేకుండా క్రీడాకారులు సాధించిన మెడల్స్, వారి ప్రతిభ ఆధారంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. 35 ఏళ్ల క్రితం పలువురు క్రీడాకారులు రాతపరీక్ష లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ దృష్టికి తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి 35 ఏళ్ల క్రీడాకారుల కలను 35 రోజుల్లోనే సాకారం చేశామన్నారు. రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలిచే క్రీడాకారుడికి గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో స్పోర్ట్స్ కోటా కింద 3శాతం హారిజంటల్ రిజర్వేషన్ విధానాన్ని తీసుకొచ్చామన్నారు. స్పోర్ట్స్ కోటా కింద 3శాతం హారిజాంటల్ రిజర్వేషన్ అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. దేశ గౌరవాన్ని, రాష్ట్ర గౌరవాన్ని పెంపొందించే క్రీడాకారులకు సముచితస్థానం కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, చిత్తూరు జిల్లాల డీఎస్డీఓలు సయ్యద్ సాహెబ్, బాలాజీ, ఫిజికల్ డైరెక్టర్లు, వివిధ క్రీడా సంఘాల కోచ్ లు టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్, శాప్ కోచ్‌లు, డీఎస్ఏ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు చిత్తూరుకు రానున్న రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి

### - శ్రీ దుర్గ కుటుంబ సభ్యులను పరామర్శించనున్న మంత్రి

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు షణ్ముగం కుమార్తె చిత్తూరు తెలుగుదేశం పార్టీ పార్లమెంటు మహిళా కార్యదర్శి శ్రీ దుర్గ శుభ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొనడానికి వారి కుటుంబ ఆత్మీయ బంధువు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర నేడు చిత్తూరుకు రానున్నారు. మంత్రి నేటి మధ్యాహ్నం బీసీ నేత షణ్ముగం స్వగృహానికి చేరుకుని ముందుగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రీ దుర్గా కు నివాళులర్పించనున్నారు అనంతరం శుభస్వీకరణ కార్యక్రమంలో పాల్గొంటారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్ షణ్ముగం తెలిపారు. గత మాసం ప్రమాదంలో మృతి చెందిన తన కుమార్తె శ్రీ దుర్గ మృతికి ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారని మృతిచెందిన రోజు కొన్ని అనివార్య కారణాలచే హాజరు కాలేకపోయారని నేడు శుభ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఆయన తెలిపారు.

## ఎస్వీ వైద్య కళాశాల, ప్రిన్సిపాల్, రుయా ఆసుపత్రి, సూపరిటెండెంట్ మళ్లీ బదిలీ

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ జె.రాధ, రుయా ఆస్పత్రి అదనపు వైద్య విద్య సంచాలకులు, సూపరిటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు జి ఓ ఆర్ టి నెంబర్ 252, జీవో ఆర్‌టి నెంబర్ 253, ప్రకారం మళ్లీ రెండో సారి కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించనున్న డాక్టర్ జి.రవి ప్రభు, మొట్టమొదటిసారిగా సూపరిటెండెంట్ బాధ్యతలు చేపట్టనున్న డాక్టర్ జె.రాధా. ఈ సందర్భంగా డాక్టర్ జి. రవి ప్రభు మాట్లాడుతూ వైద్య విద్య సంచాలకులు విజయవాడ వారి సందేశాలు వచ్చిన వెంటనే బాధ్యతలు చేపట్టడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఆయన తెలి పారు. డాక్టర్ జె రాధ మాట్లాడుతూ రుయా ఆసుపత్రి అభివృద్ధికి అందరి సహాయ సహకారాలతో ముందుకు




తీసుకుని వెళ్లి పేద రోగులకు మెరుగైన వైద్యం అందించడానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైద్యులు, వైద్య సిబ్బంది, వైద్య విద్యార్థులు, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ జి.రవి ప్రభు, ఎస్వీ వైద్య కళాశాల, అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. డాక్టర్ జె రాధ, అదనపు వైద్య విద్య సంచాలకులు, రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు.

# షర్మిల మోదీకి బహిరంగ క్షమాపణ చెప్పాలి

### - బిజెపి జిల్లా నాయకుల డిమాండ్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు బహిరంగ క్షమాపణ చెప్పాలని చిత్తూరు జిల్లా



బిజెపి అధ్యక్షుడు జగదీశ్వర నాయుడు, ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పహల్గామ్ సంఘటనతో దేశ వ్యాప్తంగా ప్రజలు ఇప్పటికి ఎంతో మనోవేదనతో ఉన్న విషయం అందరికీ తెలిసిందే, ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షర్మిల దేశ ప్రధాని నరేంద్ర మోదీని, హోంశాఖ మంత్రి అమిత్ షా ను విమర్శించడం వారి అవివేకానికి నిదర్శనం అని తక్షణం బహిరంగ క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ చిత్తూరు జిల్లా డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. శుక్రవారం అమరావతి పునః ప్రారంభానికి ప్రధాని నరేంద్ర మోదీని గతంలో ప్రారంభం చేసినప్పుడు మట్టి, నీళ్ళు ఇచ్చారు, ఇప్పుడు ఏమి ఇచ్చి మోసం చేస్తున్నారన్ని ఆమె మాట్లాడిన మాటలు అజ్ఞానానికి నిదర్శనమని ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి,పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి, అమరావతి పునః నిర్మాణానికి చేసిన నిధులు విడుదల గురించి తెలుసుకొని మాట్లాడాలని తెలిపారు.

## తిరుమలలో సందడి చేసిన సింగర్ ఉషా...

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని ప్రముఖ సినీ గాయని ఉషా దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొన్ని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల ఉష మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి భక్తి గీతాన్ని ఆలపించి అలరించారు. స్వామి వారిని దర్శన భాగ్యం కలగాలి అంటే చాలా అదృష్టం ఉండాలని తెలిపారు. ఆ దేవదేవుడు కరుణిస్తే తప్ప దర్శనభాగ్యం కలుగుతుందని అన్నారు. స్వామి వారిని దర్శించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని తెలియజేశారు. వాయిస్ ఆఫ్ ఉష అనే ఛానల్ ప్రారంభించినట్లు చెప్పారు. ఐకా రికార్డ్ లేబుల్ అనే రికార్డింగ్స్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కారు-షికారు అనే ఇంటర్వ్యూ కూడా ప్లాన్ చేస్తున్నానని అన్నారు. ఇక పొడకాస్ట్ ఛానల్ సైతం ప్రారంభించనునట్లు తెలిపారు.



# గంగజాతరను వైభవంగా నిర్వహిద్దాం : కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అందరూ కలసికట్టుగా పనిచేయాలని, మే 5 లోపు అన్ని ఏర్పాట్లు పక్కగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ఈ నెల ఆరు నుండి 14 వరకు నిర్వహించనున్న గంగజాతర ఏర్పాట్లపై టిటిడి, నగరపాలక సంస్థ, తుడా, పోలీసు, ఫైర్, హెల్త్, రెవెన్యూ, ఆర్ అండ్ బి విభాగాల అధికారులతో శనివారం సాయంత్రం కమిషనర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. జాతర సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై ఆయా విభాగాల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా టిటిడి అధికారులు ఆలయ పరిసరాల్లో పందిళ్ళు, పుష్పాలంకరణ, అమ్మవారికి ప్రతి రోజు పుష్పాలంకరణలు చేయాలని అన్నారు. జాతర విశిష్టతను తెలిపే సాంస్కృతిక కళాబృంధాలు ఎక్కువ మంది ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తులు, విఐపిలు ఎలా వెళ్ళాలి అనే విధంగా ఒక రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని



పోలీస్, రెవెన్యూ అధికారులకు సూచించారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి, బారికేడ్లను ఆర్ అండ్ బి అధికారులు పరిశీలించాలని అన్నారు. ఆలయ ప్రాంగణం అంతా వెలుగులు ఉండేలా విద్యుత్ సరసరా చేయాలని, జనరేటర్లను కూడా అందుబాటులో ఉంచుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నీటి సరఫరా, పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలని ఇంజినీరింగ్, హెల్త్ అధికారులను ఆదేశించారు. భక్తులు పొంగళ్ళు పెట్టుకునే మార్కెట్‌లో అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఇందిరా మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని తుడా అధికారులను ఆదేశించారు. భక్తులకు ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయంతో పాటు పరి సర ప్రాంతాల్లో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అందరూ వారి వారి విధులను సక్రమంగా నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, తుడా సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఆర్డీఓ రామ్మోహన్, డీఎస్పీలు రామకృష్ణాచారి, భక్తవత్సల నాయుడు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డీసీపీ మహాపాత్ర, తహసీల్దార్ భాగ్యలక్ష్మి, గంగమ్మ ఆలయ ఈఓ జయకుమార్, ఈ.ఈ.లు రవీంద్ర, తులసి కుమార్, గోమతి, టిటిడి, ఆర్ అండ్ బి, ఫైర్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## పలమనేరులో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయండి : ఎమ్మెల్యే అమర్

**పలమనేరు మేజర్ న్యూస్:** పరిశ్రమల ఏర్పాటుకు పలమనేరు ఎంతో అనుకూలమైన ప్రాంతమని నూతన పారిశ్రామికవేత్తలకు పలమనేరు ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేలా అధికారులు అవగాహన కల్పించాలని శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరులోని తన కార్యాలయంలో శనివారం ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సుబ్బారావుతో ఆయన సమావేశం అయ్యారు. పలమనేరు నియోజకవర్గంలోని గంద్రాజు పల్లె, పట్టణ సమీపంలోని పారిశ్రామిక వాడల్లో కొనసాగుతున్న సూక్ష్మ మధ్యతరగతి పరిశ్రమల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నియోజకవర్గానికో పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేస్తున్న అంశంపై ఈ సందర్భంగా చర్చించారు. పట్టణ సమీపంలోని నాగమంగళం వద్ద ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక నియోజకవర్గంలోని బైరెడ్డిపల్లి నుంచి వీ.కోట వరకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు చాలా అనువైన అవకాశాలు ఉన్నాయని కాబట్టి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లు పెట్టాలనే యోచన ఉన్న పారిశ్రామికవేత్తలకు ఆ దిశగా సూచనలిచ్చి ప్రోత్సహించాలని ఆయన జెడ్‌ఎం కు సూచించారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ మేనేజర్ ఇస్మాయిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోవింద ధామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** గోవింద ధామంలోజరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం సాయంత్రంఎమ్మెల్యే పులివర్తినాని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతలో ఎటువంటి లోపం లేకుండా, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, కమిటీ సభ్యులకు, కాంట్రాక్టర్‌కు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.కొత్తగా ఏర్పాటు చేసిన బోర్‌వెల్‌కు మోటార్‌ను అమర్చిన తర్వాత, ఎమ్మెల్యే స్వయంగా బటన్ నొక్కి ప్రారంభించారు. అనంతరం గంగాదేవికి నమస్కరించి, పనులు నిరంతరంగా, ఎటువంటి ఆటంకం లేకుండా సాగాలని ఆకాంక్షించారు. శరవేగంగా జరుగుతున్న పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే , వాటి నాణ్యతను పరిశీలించి ప్రశంసించారు.ముందుండి కృషి చేస్తున్న కార్యకర్తలు, కాంట్రాక్టర్‌కు పలు విలువైన సలహాలు, సూచనలు అందించారు.



# గంగమ్మగుడి పాలకవర్గంపై ఆశావాహులకు నిరాశే..

**మొదటిపేజీ తరువాయి....**
గుడి ఆలయానికి నూతన పాలకవర్గం నియమిస్తారని, అందులో తమకు అవకాశం ఉంటుందని సుమారు 50 మందికి పైగా కూటమి కార్యకర్తలు ఆశలు పెట్టుకున్నారు. అయితే శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ గంగమ్మ జాతర నిర్వహణకు 15 మందితో కూడిన ఉత్సవ కమిటీని నియమించడంతో పాలకవర్గం పై ఆశలు పెట్టుకున్న వారందరి ఆశలు అడియాశలయ్యాయని కూటమి కార్యకర్తలు బహిరంగంగా అసంతృప్తికి లోనయ్యారు. మరో పక్క స్థానిక ఎమ్మెల్యే ప్రతిపాదించిన గంగమ్మ గుడి పాలకవర్గ సభ్యుల జాబితా రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కు పంపిన లెటర్ ఒకటి బయటికి వచ్చింది. అందులో పేర్లు ఉన్న సభ్యులు కొంతమంది సభ్యులు ఆనంద ఉత్సవాలు జరుపుకోవడంతోపాటు స్నేహితులు, బంధువులు శుభాకాంక్షలు చెప్పుకుంటున్నారు. అయితే ఈ 27 మంది పాలకవర్గం జాబితాకు అధికారికంగా దేవాదాయ శాఖ నుండి విడుదల కాలేదని ఓ అధికారి తెలిపారు. అయినా స్థానిక ఎమ్మెల్యే సిఫారసు చేసిన పాలకవర్గం జాబితా బయటికి రావడంతో అందులోని కొంతమంది సభ్యుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.




**కూటమి నాయకుల మధ్య కొరవడిన సమన్వయం...**

ఎంతో ప్రాముఖ్యత కలిగిన శ్రీ తాతయ్య గుంట గంగమ్మ గుడి పాలకవర్గాన్ని నియమించుకోవడంలో టిడిపి జనసేన బిజెపి నాయకుల మధ్య సమన్వయం లేకపోవడంతోనే హడావిడిగా జిల్లా కలెక్టర్ విడుదల చేసిన 15 మందితో ఉత్సవ కమిటీ తో జాతర నిర్వహించేందుకు స్థానిక కూటమి నాయకులు పూనుకున్నారు.

**నియమించిన జాతర నిర్వహణ కమిటీ చట్టబద్ధమేనా...?**

రాష్ట్రంలోని దేవాలయాలకు వచ్చే ఆదాయాన్ని బట్టి ఆయా ఆలయాలకు ట్రస్ట్ బోర్డు సభ్యులను, ఉత్సవ కమిటీలను నియమించే అధికారం ఒక దేవదాయ శాఖ కమిషనర్ కు మాత్రమే ఉంటుంది. ఈ నేపథ్యంలో తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయం వార్షిక ఆదాయము కోటి రూపాయలకు పైగా ఉండటంతో స్థానిక ఎమ్మెల్యే ప్రతిపాదించిన గంగమ్మ గుడి పాలకవర్గం సభ్యుల జాబితాను దేవాదాయ శాఖ కమిషనర్, దేవాదాయ శాఖ మంత్రి సమన్వయంతో ప్రభుత్వానికి సిఫారసు చేసి వారి అనుమతితో ఫెస్టివల్ కమిటీ నియామకం జరిగే అవకాశం ఉందని చట్టం చెబుతోంది. అయితే ఈనెల 6 నుంచి ప్రారంభం కానున్న తాతయ్య గుంట గంగమ్మ జాతర నిర్వహణ, గుడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా కలెక్టర్ 15 మందితో కూడిన ఉత్సవ కమిటీని నియమించారు. ఈ కమిటీ జిల్లా కలెక్టర్ ప్రకటించడంతో తిరుపతి చంద్రగిరి నియోజకవర్గాలలోని కూటమి కార్యకర్తలలో తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. ఆ రెండు నియోజకవర్గాల ప్రజాప్రతినిధులపై కూటమి కార్యకర్తలు బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకోవాలి-ఎమ్మెల్యే థామస్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకోవాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ పేర్కొన్నారు. శనివారం వెదురుకుప్పం మండలం చవటగుంట మహాభారతం ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. హింస ప్రవృత్తిని వీడడానికి మహాభారతం యజ్ఞాలు ఎంతగానో ఉపకరిస్తాయని వెల్లడించారు. దైవభక్తిని పెంపొందించుకోవడం ద్వారా మనిషి యొక్క ఆరోగ్య స్థితులు కుదుటపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ద్రౌపతి దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యేకు కార్యనిర్వహకులు ఆలయ మర్యాదలు చేసి సత్కరించారు.

**ఎమ్మెల్యేను సత్కరించిన మోహన్ మురళి...**

వెదురుకుప్పం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి జన్మదిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే థామస్ ను క్లస్టర్ ఇంచార్జ్ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించి సత్కరించారు. మోహన్ మురళి జన్మదిన వేడుకలకు పలువురు హాజరై ఆశీర్వదించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లోకనాథరెడ్డి, దేవళం పేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ గుణశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు బి ఎం రవి, శ్రీనాథ్ రెడ్డి, అబ్బులు రెడ్డి, నాగిరెడ్డి, సుధాకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజశేఖర్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.



# ఊకదంపుడు ఉపన్యాసాలు మానుకో చెవిరెడ్డి

**మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డిపై ఫైర్ అయిన టీడీపీ నేతల**
**- ఎమ్మెల్యే పులివర్తి నాని చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు**
**- వైసీపీ పాలనలో ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించింది మీరు కాదా చెవిరెడ్డి**
**- డిసిఎంఎస్ ఛైర్మన్ పల్లినేని సుబ్రమణ్యం నాయుడు**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వ్యవస్థలన్నింటినీ అవినీతి, అక్రమాలకు చిరునామా మార్చుకున్నారని డిసిఎంఎస్ ఛైర్మన్ వల్లినేని సుబ్రమణ్యం నాయుడు దయ్యబట్టారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో అవినీతి జరిగినట్లు 40 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు 1000 పేజీల నివేదిక ఇచ్చినట్లు తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. తండ్రి తనయులు కేవలం 5 ఏళ్ళలో ఎమ్మెల్యేగా, తుడా ఛైర్మన్ గా, టిటిడి బోర్డు సభ్యుడుగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ గా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్పడిన అవినీతి అక్రమాలకు అంతులేదన్నారు. అభివృద్ధిని ఆటకెక్కించి ఓటర్లకు పప్పులు....బెల్లాలు పంచితే గెలిచిపోతామనుకున్న చెవిరెడ్డికి ప్రజలు దిమ్మదిరిగే గుణపాఠం చెప్పారని ఎద్దేవా చేశారు. పులివర్తి నాని ఎమ్మెల్యేగా విజయం సాధించిన నెల రోజుల నుండి అవినీతి.....అవినీతి అంటూ గోల చేస్తున్న చెవిరెడ్డి. చంద్రగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులతో ఎం చేయాలో అర్ధంకాక గోల చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా టిడిపి సీనియర్ నాయకుడు శివకోటి రెడ్డి మాట్లాడుతూ చెవిరెడ్డి అవినీతికి ఆకాశమే హద్దు అంటూ నిప్పులు చెరిగారు. చెవిరెడ్డి వేల కోట్ల అక్రమ సంపాదనపై లక్ష పేజీలు ముద్రించినా సరిపోదన్నారు. చంద్రగిరిలో గోవింద దామం (మహాప్రస్థానం) వంటి అపురూపమైన అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని కి లభిస్తున్న ఆదరణ చూసి చెవిరెడ్డి వెన్నులో వణుకు పుట్టిస్తుందన్నారు. బెంచీల పేరిట లక్షలాది రూపాయల అవినీతికి పాల్పడినట్లు ఆరోపించారు. ఇకనైనా వసలేని ఆరోపణలను మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ గౌస్ బాషా, చంద్రగిరి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వీరంగారి రమేష్ రెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, తెలుగుయువత మండల అధ్యక్షుడు రాజులగారి వినోద్ కుమార్ రెడ్డి, టిడిపి మండల ఉపాధ్యక్షుడు కానంబని తులసి రెడ్డి, సునీల్, లోక, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## చిప్పిలి వారి పల్లిలో దళితుల శ్మశానం కబ్జా?



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్ద ఎల్లకుంట్ల పంచాయతీ చిప్పిలి వారి పల్లెలో దళితుల స్మశాన వాటిక కబ్జాకు గురైనట్లు బాధితులు తెలిపారు వారి కథనం మేరకు చిపిల్లి వారి పల్లి గ్రామానికి సమీపంలో దశాబ్దాల తరబడి దళితులకు స్మశాన వాటిక ఉంది ఆ స్థలాన్ని కొందరు ఆక్రమించే ప్రయత్నం చేయగా గతంలో కొన్ని రోజుల క్రితం అడ్డుకున్నామని దళితులు తెలిపారు ప్రస్తుతం కొన్ని రోజులు ముందురాత్రి సమయంలో మరల అదే వ్యక్తులు స్మశానానికి ఉన్న బోర్డు స్థలంలో వేయబడ్డ రాళ్ళను తొలగించి ట్రాక్టర్లతో దున్ని కబ్జా చేశారని వారు వాపోయారు ప్రభుత్వం అధికారులు స్పందించి దళితుల స్మశాన వాటికను కబ్జా కోరల నుంచి విడిపించాలని చిప్పిలి వారి పల్లి దళితులు కోరుతున్నారు.

## వైసిపి బిసి సెల్ మండల అధ్యక్షుడుగా మొగిలీశ్వర్



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల వైఎస్సార్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడుగా మొగిలీశ్వర్‌ను అధిష్టానం నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేస్తానని అలాగే నాకు ఈ పదవి రావడానికి కారకులైన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,మిథున్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,డాక్టర్ సునీల్ కుమార్,ఎంబి కుమార్ రాజా మండల కన్వీనర్, పాలేరు రామచంద్రారెడ్డి,మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి,శిరీష్ రెడ్డి, జయకుమార్, శరత్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి, సోమశేఖర్ మరియు వైఎస్సార్ పార్టీ కుటుంబ సభ్యులకు, కార్యకర్తలకు తన గ్రామస్థులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక బిఎంపీ గురుమూర్తి



**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబందించి ఎంపీ డా. మద్దిల గురుమూర్తి శనివారం ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పలు అంశాలపై తమ సమస్యలను వినిపించారు. ప్రతి సమస్యను సావదానంగా విన్న ఎంపీ గురుమూర్తి సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకునేలా సూచించారు.

## ప్రత్యేక అలంకరణలోవన వేణుగోపాల స్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి–ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి విశేష పూజలు స్వామివారినిప్రత్యేకంగా శనివారం అలంకరించారు. పాలాభిషేకంతో పాటు అభిషేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

## ఎస్సీ వీ యూత్ అన్నదానం




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు ఎస్సి వి నాయుడు 70 వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎస్సి వి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని టిడిపి యువ నాయకులు ఎస్సి వి దిలీప్ కుమార్, సత్ర వాడ ప్రవీణ్ కుమార్ ప్రారంభించి పేదలకు పంపిణీ చేశారు. ఎస్సి వి నాయుడు జన్మదినం సందర్భంగా ఎస్సీ వీ యూత్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించారు. సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగంగా అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద ఎస్సీ వి యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అన్నదాన కార్యక్రమాన్ని టిడిపి యువ నాయకులు ఎస్సి వి దిలీప్ కుమార్, సత్రవాడ ప్రవీణ్ కుమార్ ప్రారంభించి పేదలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సి వి యూత్ నాయకులు ఢిల్లీ ప్రతాప్, చెందు, సుదర్శన్ నాయుడు, ధనంజయ నాయుడు, గాలి మోహన్ నాయుడు, టిడిపి నాయకులు మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ నారాయణ యాదవ్, సర్పంచ్ బాలాజీ నాయుడు. తదితరులు పాల్గొన్నారు.

## చలి వేంద్రం ఏర్పాటు

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** మండల తహసీల్దారు కార్యాలయంలో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు మధుసూదనరావు మాట్లాడుతూ... వేసవి నేపథ్యంలో ఎండలు తీవ్రంగా ఉండటంతో కార్యాలయానికి వచ్చే వారి దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశం తహసీల్దారు కార్యాలయానికి వచ్చే వారు వినియోగించుకోవాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు జగన్మోహన్, సీనియర్ అసిస్టెంటు నారాయణ, రెవిన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ వైద్య సేవ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

### - జిల్లా కోఆర్డినేటర్ సుదర్శన్




**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ వైద్య సేవ పథకాన్ని జిల్లా వ్యాప్తంగా అర్హత కలిగిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ సుదర్శన్ తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న తెల్ల రేషన్ కార్డు దారులు ఎన్టీఆర్ వైద్య సేవ పథకానికి అర్హులని తెలిపారు. కాగా అత్యవసర పరిస్థితులలో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నప్పుడు ప్రమాదాలు సంభవించిన సమయం లోను ఆసుపత్రిలో చికిత్స పొందడానికి ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కార్డు సభ్యత్వం లేకపోయినప్పటికీ, సంబంధిత శాఖ అధికారికి సమాచారం అందిస్తే, వారు చికిత్స పొందేందుకు సీఎం సి ఓ కార్యాలయం నుంచి సంబంధిత కాపీ ద్వారా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా దేశవ్యాప్తంగా ఏ ప్రైవేటు హాస్పిటల్ నందైనా ఐదు లక్షల రూపాయల వరకు వైద్యం పొందడం కోసం పి ఎం జె ఏ వై ద్వారా సాధ్యమవుతుందని తెలిపారు, 70 సంవత్సరాలు నిండిన ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా, తెల్ల రేషన్ కార్డు లేకపోయినా పి ఎం జె ఏ వై ద్వారా వైద్యం పొందవచ్చున్నారు. జిల్లా వ్యాప్తంగా 3,28,284 మంది అర్హత కలిగిన వారు ఉండగా ప్రస్తుతం కేవలం 15 వేలమంది మాత్రమే నమోదు చేసుకోవడం జరిగిందన్నారు, 70 సంవత్సరాలు పూర్తయిన వారు ఒక లక్ష 40 వేల 113 మంది అర్హత కలిగిన వారు ఉండగా కేవలం 1,810 మంది మాత్రం నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏఎన్ఎం తద్వారా ఈ పథకం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి నమోదు సంఖ్యను పెంచేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు.

## సాగరమాల జాతీయ రహదారి వెంబడి సర్వీస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

### - నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట నుండి తూర్పు కనుపూరు వరకు నిర్మిస్తున్న సాగరమాల జాతీయ రహదారి వెంబడి సర్వీస్ రోడ్లు నిర్మించాలని కోరుతూ శనివారం నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పలువురు రైతులు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ



సందర్భంగా నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడారు. నాయుడుపేట నుండి తూర్పు కనుపూరు వరకు నూతనంగా నిర్మిస్తున్న సాగరమాల 71వ జాతీయ రహదారి అండర్ పాస్ లను కలుపుతూ నాయుడుపేట నుండి చిలమత్తూరు గ్రామం వరకు సర్వీస్ రోడ్డు సదుపాయం కల్పించాలని కోరారు. తమ పంట పొలాల మధ్యలో నూతన రహదారి నిర్మాణం జరుగుతుండడంతో, తమ పంట పొలాలు రెండు భాగాలుగా విడిపోయాయని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. సాగరమాల జాతీయ రహదారి నిర్మాణంతో తమ పంట పొలాలు రెండుగా విడిపోవడంతో తమ భూముల్లో వ్యవసాయ పనులను చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతులు తెలిపారు. రైతుల సమస్యలను స్వయంగా తెలుసుకున్న కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్లు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మండల రైతులు కామిరెడ్డి విజయసారథి రెడ్డి, గుండాల సురేష్ రెడ్డి,సన్నారెడ్డి హరినాథ్ రెడ్డి,కామిరెడ్డి సురేష్ రెడ్డి సన్నారెడ్డి భవదీప్ రెడ్డి,మచ్చా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5న పలమనేరులో పి జి ఆర్ ఎస్ నిర్వహణ

### - చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఈ నెల 5 న సోమవారం పలమనేరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం హల్ నందు ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పలమనేరు రెవిన్యూ డివిజన్ పరిధిలో ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించి పరిశీలించి పరిష్కరిస్తారన్నారు. పలమనేరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని మండలాలకు సంబంధించి పలమనేరు మున్సిపల్ కార్యాలయం నందు ప్రత్యేకంగా పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించడం వల్ల చిత్తూరు జిల్లా కేంద్రంలో జరుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అన్నదాతలకు, పాడి రైతులకు శుభవార్త

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని అన్నదాతలకు పాడి రైతులకు ఎరువులు, మందులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, చిరుధాన్యాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో పెనుమూరు బైపాస్ రోడ్డులో రాధాకృష్ణ థియేటర్ పక్కన పులిగుంటీశ్వర ప్రకృతి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ప్రారంభించాం. ఇందులో ఎరువులు, మందులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, చిరుధాన్యాలు అందుబాటులోకి తెచ్చాము. అలాగే రైతులకు ఆధునిక పద్ధతులు ,సాంకేతిక పరిజ్ఞానం, కొత్త రకం వంగడాలు ,ప్రకృతి వ్యవసాయం ,విలువ ఆధారిత వస్తువుల తయారీ వంటి అనేక అంశాల మీద ఉచితంగా శిక్షణా తరగతులు అవగాహన సదస్సులు అధికారులచే, శాస్త్రవేత్తలచే అభ్యుదయ రైతుల చే అందిస్తున్నాము. అలాగే స్ప్రేయర్లు, పవర్ వీడర్లు ,డ్రమ్ములు, పట్టలు అందుబాటులోకి తెస్తున్నాము. రైతులకు నాణ్యమైన వస్తువులు సరసమైన ధరలకు అందిస్తున్నాము. అలాగే పాడి రైతులకు ఉపయోగకరమైన, నాణ్యమైన, హై క్వాలిటీ పశువుల దానాలు అందుబాటులోకి తెచ్చాము. మండలాల్లోని రైతులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. వివరాలకు 9441911161 నంబరును సంప్రదించగలరు.

## పంటల నాణ్యత పై రైతులకు అవగాహన



**కార్వేటినగరం మేజర్ న్యూస్:** మండలంలో అన్నూరు, సిడి కండ్రిగ గ్రామాల యందు స్కిల్ అప్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతి ఆర్ఎస్కే నందు 30 మంది రైతులకు స్మార్ట్ ఫోన్ల ఉపయోగాలు డిజిటల్ పేమెంట్లు, ఫోన్ పే ద్వారా లావాదేవీలు ఎలా చేయాలో రైతులకు తెలియజేయడం జరిగింది, అలాగే యూట్యూబ్ నందు రైతులకి పనికొచ్చేటువంటి యూట్యూబ్ ఛానల్ అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ తరఫున ఉన్నటువంటి పాడిపంటలు ఛానల్, రైతు నేస్తం ,రైతుబడి తదితర యూట్యూబ్ ఛానల్ నందు రైతులు తాము వేయవలసిన పంటల రకాలు వంగడాలు ఏ కాలంలో వెయ్యాలి? ఎటువంటి యాజమాన్య పద్ధతులు పాటించాలి తర్వాత దానికి సంబంధించిన మార్కెటింగ్ వంటి వివరాలను యూట్యూబ్ ఛానల్ వీడియోలు ద్వారా తెలుసుకోవచ్చును. అలాగే రైతన్నలు స్మార్ట్ఫోన్లో ఉండు గూగుల్ క్రోమ్ నందు సర్చ్ ద్వారా వాతావరణ విషయాలు లేదా మైక్ ద్వారా పలకడం ద్వారా రానున్న పది రోజుల్లో ఎటువంటి వాతావరణ పరిస్థితులు ఉంటాయి, వర్షపాతం సూచనలు ఉంటాయి అని తెలుసుకొని తద్వారా వాళ్లు పంటలు విత్తుకోవడం లేదా కోత కోసుకోవడం లాంటి పనులు కాకుండా ఎరువులు వేయడము పురుగు మందు పిచికారీ లాంటి పనులు కూడా వాళ్ళు చూసుకుని చేసుకోవచ్చు. ప్లే స్టోర్ నందు వ్యవసాయ యాప్స్ అయినటువంటి అగ్రి సెంట్రల్ యాప్ ,ప్లాన్టిక్స్ యాప్, ఎన్ పి ఎస్ ఎస్ యాప్ ,వ్యవసాయం యాప్ ఈ వ్యవసాయానికి సంబంధించిన యాప్ ల ద్వారా రైతులు ఎటువంటి పంటలు వేయాలి ఆ పంటలకు సంబంధించి ఏ టైం లో ఎరువులు పురుగు మందులు వాడకం చేయాలి. ఎటువంటి వంగడాలు కొత్త రకాలు, నూతన యాజమాన్య పద్ధతులు కూడా తెలుసుకోవచ్చును. అలాగే మార్కెట్ ధరలు కూడా లొకేషన్ స్మార్ట్ఫోన్ లందు లొకేషన్ ను ఆన్ చేసుకొని ఏ పంట యొక్క ధరలు ఏ ఏ మార్కెట్లో ఎంతెంత ఉన్నాయో కూడా రైతులు సర్చ్ ఆప్షన్ ద్వారా తెలుసుకొనవచ్చును, కార్యక్రమంలో ఏఈఓ గాయత్రి వి ఎస్ ఏ మునికృష్ణ మానిటరింగ్ ఆఫీసర్స్ వైస్ మధుసూదన రెడ్డి గారు మరియు ఆర్ హేమలత మండల వ్యవసాయ అధికారిని కార్వేటి నగరం మండలం సంబంధిత గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన టీటీడీ పాలక మండలి సభ్యుడు




**కుప్పం, మేజర్‌న్యూస్:** దేవాలయాల్లో పనిచేస్తున్నటువంటి నాయి బ్రాహ్మణ సోదరులకు 25 వేలు జీతం ప్రకటించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు టిటిడి పాలకమండలి సభ్యులు,రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు సభ్యులు వైద్యం శాంతారామ్ కృతజ్ఞతలు తెలియజేసారు. ఆయన మాట్లాడుతూ నిన్నటి రోజున ఆదోని పట్టణానికి చెందిన నాయి బ్రాహ్మణులు శ్రీశైలం వెళ్ళొస్తుండగా నంద్యాల,గుంటూరు జాతీయ రహదారిపై రోడ్డు యాక్సిడెంట్ లో ఆదోని పట్టణానికి చెందిన నాయి బ్రాహ్మణలు ఐదుగురు మరణించడం జరిగిందని..అలాగే 15 మందికి పైగా గాయాలయ్యాయని విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.చనిపోయిన వారి కుటుంబాలకు నారా చంద్రబాబునాయుడు ప్రగడ సంతాపం ప్రకటించినట్లు తెలిసారు. అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సీ.ఎం నారా చంద్రబాబునాయుడు డాక్టర్లను ఆదేశించారని తెలిపారు. వారి కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని తనకు ముఖ్యమంత్రి చెప్పినట్లు తెలిపారు.

## డిసిసిబి చైర్మన్‌ను కలిసిన టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్



**తిరుపతి, మేజర్ న్యూస్ :** డిసిసి బ్యాంకు చైర్మన్ గా నియమితులైన అమాస రాజశేఖర్ రెడ్డిని తిరుపతి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ పూడి బాలసుబ్రమణ్యం రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. శనివారం అమాస రాజశేఖర్ రెడ్డి స్వగృహంలో ఆయనను కలసి పూడి బాలసుబ్రమణ్యం రెడ్డితో పాటు తనయుడు హితేష్ కుమార్ రెడ్డిలు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో అమాస రాజశేఖర్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని బాలసుబ్రమణ్యం రెడ్డి ఆకాంక్షించారు.

## శ్రీవేంకటేశ్వర స్వామి వారి సేవలో మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాజీ ఎంపీ విజయ్ సాయి రెడ్డి దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగాం. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## రేపు సర్వసభ్య సమావేశం

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి రూరల్ మండలం సర్వ సభ్య సమావేశం తిరుపతి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సర్వసభ్య సమావేశానికి, తిరుపతి రూరల్ మండలం పంచాయతీ అధికారులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలియజేశారు.

## ఆగివున్న లారీని ఢీకొన్న మరో లారీ ఒకరు మృతి ,ఒకరికి గాయాలు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట- చెన్నై జాతీయ రహదారిపై శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగివున్న లారీని వెనుక వస్తున్న లారీ ఢీకొంది.ముందు వెళుతున్న లారీని వెనకనే వస్తున్న ట్యాంకర్ లారీ ఢీకొన్న ప్రమాదంలో సతీష్, జ్ఞానమూర్తి అనే ఇద్దరు డ్రైవర్లకు తీవ్రగాయాలైయ్యాయి. హైదరాబాద్ నుంచి చెన్నైకు వెళుతున్న ట్యాంకర్ లారీ మార్గమధ్యమైన ఉమ్మడి నెల్లూరుజిల్లా నాయుడుపేటలోని విన్నమాల క్రాస్‌రోడ్డు వద్దకు వచ్చే సరికి ముందు వెళుతున్న లారీని వేగంగా వెనుక నుంచి ఢీకొనింది. ఈ ప్రమాదంలో సతీష్, జ్ఞానమూర్తిలకు తీవ్రగాయాలైయ్యాయి. సతీష్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి, జ్ఞానమూర్తిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. ఈ మేరకు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## త్రుటిలో తప్పిన ప్రమాదం

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని దొడ్ల వారి మిట్ట వద్ద జాతీయ రహదారిపై శనివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో తిరుపతి నుంచి నాయుడుపేట వైపు వెళ్తున్న లారీని, వెనుక నుంచి వస్తున్న కారు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. సమాచారం తెలుసుకున్న హైవే మొబైల్ కానిస్టేబుల్ ఎస్కే సిరాజ్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా ప్రమాదానికి కారణం అతివేగం అని తెలిపారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. అంబులెన్స్ సహాయంతో ఇద్దరినీ నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యింది.



## భక్తిశ్రద్ధలతో పరమ పవిత్ర త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



**పెనుమూరు, మేజర్ న్యూస్:** శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో వేసవి సెలవుల 10 రోజుల ప్రచారం లో భాగంగా 4 వ రోజు "త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక" శ్రీకాళహస్తి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం పెనుమూరు మండలంలోని తలారిపల్లె, చలంపాలెం, గొబ్బిల్లమిట్ట, గాంధీపురం, చిప్పార పల్లి, వడ్ల వాని మిట్ట, మల్లిరెడ్డి పల్లి, తిరివి రెడ్డి పల్లి, గొల్లపల్లి, మిట్టూర్, ఉప్పులపల్లి, కామ చిన్నయ్య పల్లి 12 గ్రామాల్ల త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది. త్రైత సిద్ధాంత ఆదికర్త ,శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంధాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధన తో ధర్మముల స్థాపన జరుగుతుంది., అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. గ్రామస్తులకు గురువు రచించిన 101 త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాలు గురించి వివరించి వారి జీవితం లో జ్ఞానమార్గం ను అనుసరించ వలసిందిగా కోరడం జరిగింది.. అలాగే భగవద్గీత లోని పురుషోత్తమ ప్రాప్తి యోగ అధ్యాయంలో 16,17 శ్లోకాలు త్రైత సిద్ధాంతానికి ఆధారం అని , త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానం ద్వారా సమాజంలో ఉన్న కులమతాలను రూపుమాపడానికి, ప్రజల మధ్యలో ఉన్న అసమానతలను తొలగించడానికి, సర్వ మతాలకు దేవుడు ఒక్కడేనని ప్రజలలో దైవ భక్తిని పెంపొందించడానికి దోహదం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక శ్రీకాళహస్తి కమిటీ అధ్యక్షుడు, సభ్యులు చింత సుబ్రహ్మణ్యం, రమణా రెడ్డి, రేణుకాదేవి, పద్మావతి, వెంకటలక్ష్మిలు పాల్గొన్నారు.

## మాభూమి మాకు ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటాం

**- నకిలీ రికార్డులు సృష్టించి పెద్దిరెడ్డి కుటుంబానికి భూమి విక్రయించారు**

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండలంలోని భీమ గాని పల్లి పంచాయతీ రాంపల్లి గ్రామానికి చెందిన శివకుమార్ సురేంద్రబాబు శివ భూ లక్ష్మమ్మ పాపులమ్మ శనివారం విలేకరులతో మాట్లాడుతూ రాంపల్లి గ్రామం సర్వే నెంబరు 382- 1 లో ఒక ఎకరం 30 సెంట్లు భూమి తమ పూర్వీకులు నుండి వంశపారంపర్యంగా వస్తున్న భూమి అని తమ దగ్గర వాటికి సంబంధించిన రికార్డులు ఉన్నాయి అని గత ప్రభుత్వంలో మా భూమినిపోస్టల్ డిపార్ట్మెంట్లో లోవిధులు నిర్వహించే నీలిమ నకిలీ డాక్యు మెంట్ సృష్టించి వన్ బి పాస్ బుక్కులు తయారు చేసుకుని 82 సెంట్ల భూమిని గత ప్రభుత్వంలో పెద్దిరెడ్డి కుటుంబానికి విక్రయించింది అన్నారు పెద్దిరెడ్డి కుటుంబం తమ భూములు కొంటున్నారని సమాచారం రావడంతో వైసీపీ బడా నేతలను రెవెన్యూ అధికారులను ఆశ్రయించగా న్యాయం చేయలేదని వాపోయారు ఇంకను మిగిలిన భూమివ్యవసాయ పొలం కు వెళ్లే దారిని శనివారం నీలిమ కొంత మంది రౌడీల్ని వెంటబెట్టుకొని కంచె ఏర్పాటు చేస్తున్నారని తెలిసి మా కుటుంబ సభ్యులుపొలం వద్దకు వెళ్ళగా రౌడీలతో తమను బెదిరిస్తున్నారని అన్నారుఅధికారులు రికార్డులు పరిశీలించి న్యాయం చేయాలనిన్యాయం జరగకపోతే వ్యవసాయ పొలంలో కుటుంబం మొత్తం ఆత్మహత్యకు పాల్పడతామని ఆవేదన వ్యక్తం చేశారు.






## మండలాభివృద్ధిపై సమీక్ష సమావేశం



**తడ, మేజర్ న్యూస్:** మండలం అభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, మండలంలో వున్న కొన్ని ప్రాజెక్టులు, పులికాట్ పరిధిలోని ల్యాండ్ స్కైప్ లెవెల్ ప్రాజెక్టు మేనేజ్మెంట్ యూనియన్ ఆధ్వర్యంలో వాటర్షెడ్ అభివృద్ధి మరియు జీవనోపాధి కార్యక్రమాలపై మండలంలోని అధికారులతో ఎంపీడీవో కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని పులికాట్ రేంజ్ ఫారెస్ట్ అధికారి టి నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో ప్రతిపాదించిన వాటర్షెడ్ అభివృద్ధి కార్యక్రమాలను సమాజానికి ఉపయోగపడతాయని మత్స్యకారులు ఆదాయాన్ని పెంచేందుకు మత్స్య వ్యవసాయ రంగంపై ఆధారిత జీవనోపాధి కార్యక్రమాలు పై కూడా చర్చించారు. అదేవిధంగా రైతుల కోసం మట్టి సారాన్ని మెరుగుపరిచే వ్యవసాయ శిక్షణ కార్యక్రమాలు నూతన వ్యవసాయ సాంకేతికతలను సమావేశంలో చర్చించి అందరి అధికారుల సమక్షంలో ప్రతిపాదించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం విజయకుమార్ ఎంపీపీ కే రఘురెడ్డి రామాపురం సర్పంచ్ టీకే శ్రీనివాస్ వ్యవసాయ అధికారి కిరణ్, వెలుగు ఏపిఎం రాజారెడ్డి, మత్స్యశాఖ అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సంతలో ధరల పట్టిక బోర్డులు ఏర్పాటు



**శాంతిపురం మేజర్‌న్యూస్ :** కెనమాకులపల్లి గ్రామపంచాయతీ, బడు గుమాకులపల్లిలో ఆదివారం జరిగే వారపు సంతలో కెనమాకులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఏ.వి. జయరాం, ఈఓపీఆర్డీ రవి నాయక్ ఆధ్వర్యంలో శనివారం ధరల పట్టిక బోర్డులను ఏర్పాటు చేశారు.గత 15 రోజుల నుండి కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం కెనమాకులపల్లి గ్రామపంచాయతీ, బడుగుమాకులపల్లి వారపు సంతలో గుత్తేదారులు అధిక మొత్తంలో పేద రైతుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు అందడంతో పశువులు, అంగళ్లు,కోళ్లు,గొర్రెలు,ప్రైవేట్ వాహనాల స్టాండ్ వద్ద సుమారు 6 ధరల పట్టిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్, ఈఓపీఆర్డీ తెలిపారు.

## అసత్య ప్రచారాలు మానుకోండి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజక వర్గంలో గత పది నెలలుగా జరుగుతున్న అభివృద్ధి పను లను చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే పులివర్తి నాని పై ఆరోపణలు చేస్తున్నారని రామచంద్రాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకలతిరుమలరెడ్డి అన్నారు. రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ గత పది నెలలుగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను స్వాగతించండి, అసత్య ఆరోపణలు మానుకోవాలని మాజీ చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మండల తెలుగుదేశం నాయకులు హితువు పలికారు. మండలంలో అన్ని పంచాయతీల్లో సిమెంట్ రోడ్లు, గుండోడు కణం రోడ్డు, నీళ్ల తొట్లు, ఆర్ఓ ప్లాంట్స్, గోకులం షెడ్లు తో పంచాయితీలలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతుంటే అనునిత్యం ఎమ్మెల్యే పులివర్తి నానిపై అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వంలో ఎలాంటి అవినీతికి జరగకుండా అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహారెడ్డి, జేడీ జగన్, గిరి నాయుడు, జయ చంద్ర నాయుడు, కోటీశ్వరుడు రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని చిత్త రంజన్ వీధిలోని ఒక ఇంటిలో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం రాత్రి వెలుగు చూసింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, ప్రాథమిక విచారణ చేపట్టి, కేసు నమోదు చేసిన అనంతరం శవ పరీక్షా నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు బంధార్లపల్లి గ్రామానికి చెందిన చిరంజీవిగా గుర్తించామని, అతను పట్టణంలోని ప్రముఖ వేద పండితులు బాబు స్వామి వద్ద డ్రైవర్‌గా పని చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. అయితే యువకుడి మృతికి గల కారణాలు పోలీసులు విచారణలో తెలియాల్సి ఉంది.

# క్వార్టర్ ఫైనల్స్‌కు చేరిన వల్లిపేడు బాలిక


**గూడూరు, మేజర్‌న్యూస్:** అంతర విశ్వ విద్యాలయాల పోటీల్లో చిల్లకూరు మండలం వల్లిపేడు గ్రామానికి ముచ్చకాల పార్థివకృష్ణ సత్తా చాటింది. తిరుపతి వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాయలంలో నాల్గవ సంవత్సరం చదుదుతున్న పార్థివకృష్ణ రాష్ట్ర స్థాయిలో జరిగిన విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల టేబుల్ టెన్నిస్ విభాగంలో వీళ్ల బృందం విజేతగా నిలిచింది. దీంతో ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో జరగుతున్న జాతీయ స్థాయి విశ్వ విద్యాలయాల క్రీడల్లకు ఎంపికైయ్యారు. పోటీల్లో భాగంగా శుక్రవారం మొదటి పోటీలో పార్థివకృష్ట, హారిక, ఉద్యాతి మలహొత్రలు గుజరాత్ రాష్ట్రానికి చెందిన దంతెవాడ కళాశాల విద్యార్థులపై విజయం సాధించి రెండవ రౌండ్‌కు చేరుకున్నారు. శనివారం జరిగిన రెండో రౌండ్‌లో హైదరాబాద్ యూనివర్శటీ బృందంపై విజయం సాదించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. వీరి విజయంపై వారి స్వస్థలాల్లో అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో
# చిన్న కొట్టాయి ఉత్సవాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం విశ్వ వసు నామ సంవత్సరం వైశాఖ శుద్ధ నవమి 6వ తేదీ నుండి వైశాఖ శుద్ధ పౌర్ణమి, 12వ తేదీ వరకు, చిన్నకొట్టాయి ఉత్సవం జరుగు తుందని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను తెలిపిన రోజులలో ప్రతి రోజు సాయంత్రం 5గంటలకు ప్రధాన ఆలయం అలంకార మండపం నుండి బయలుదేరి పొగడ మాను వద్ద ఉంచి. శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లకు ప్రత్యేక



అభిషేకం, అలంకరణ, తర్వాత, మూడు ప్రదక్షిణలు చేసి, పొగడ మాన దగ్గర ఉంచి, విశేషపూజలు నైవేద్యం, దీపారాధన మంత్రపుష్పం హారతులు జరిపించి, తదుపరి శ్రీస్వామి అమ్మవార్లను ప్రధాన ఆలయం నకు చేరుతుందని తెలిపారు. 12వతేదీ వైశాఖ శుద్ధ పౌర్ణమి సాయంత్రం 7 గంటలకు జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వార్లు అలంకార మండపం లో నుండి బయలుదేరి నాలుగు మాడ వీధుల్లో ఉత్సవ నిర్వహించి, పొగడ మాను చుట్టూ ఒక దక్షిణలు చేసి అనంతరం చెట్టు కింద ఉంచి, విశేష పూజలు, దీప దూప నైవేద్యం మంత్ర పుష్పం మహా మంగళ హారతి వంటి కార్యక్రమాలు జరుగు తాయని తెలిపారు.

# అద్భుతం.. అభినయం.. కూచిపూడి నృత్యం

### ప్రతిభకు పదును పెడుతూ నృత్యంలో తమ ప్రత్యేకతను చాటుతున్న కుప్పం విద్యార్థులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలోని సుజ్ఞానంద ఆశ్రమంలో శనివారం నుపుర నృత్యార్పణ కూచిపూడి ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో 3 రోజుల డ్యాన్స్ వర్క్ షాప్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథులుగా కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్, నాట్య గురువు ఉదయ్ కాంత్, నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, నాట్య గురువు కల్పన దేవిలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే ఇటువంటి కూచిపూడి నృత్య ప్రదర్శనలు నేటి సమాజంలో ఎంతో అవసరం అని, ఈ కూచిపూడి నృత్య ప్రదర్శనకు శిక్షణ ఇచ్చే గురువులకు, నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులను, చిన్నారులను ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియ చేశారు. “ప్రతిభకు పదును పెడుతూ నృత్యం, నటనలో తమ ప్రత్యేకతను చాటుతూ కుప్పం విద్యార్థులు రాణిస్తున్నారు. కుప్పం పట్టణం చిన్నారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో తమ ప్రదర్శనలతో కుప్పం పట్టణానికి గౌరవం తెచ్చి పెడుతున్నారు. చిత్రలేఖనం, ఏక పాత్రాభినయం, పౌరాణిక పాత్రలు సత్తాచాటుతున్నారు. వివిధ సంస్థల ద్వారా ప్రశంసలు, బహుమతులు అందుకుంటున్న చిన్నారులను పరిచయం చేసుకుందాం.



**ఉత్తమ కళాకారిణిగా పేరొందడమే లక్ష్యం : వి.ఆర్. సమీక్ష**

అమ్మ వి.శృతి, నాన్న ఎం.ఆర్.వెంకటేష్ నాకు చిన్నప్పటి నుంచి నాట్యం అంటే ఇష్టం. చదువుతూనే కూచిపూడి శాస్త్రీయ నృత్యంలో సాధన చేస్తున్నా. శిక్షణ తీసుకుంటున్నా. జిల్లా, రాష్ట్ర, స్థాయిల్లో 50కి పైగా శ్రీకాళహస్తి, బెంగళూరు, కాణిపాకం వంటి పలు వేదికలపై ప్రదర్శనలిచ్చా, బహుమతులు పొందాను. జాతీయ స్థాయిలో భారతీయ నృత్య ప్రదర్శనలు ఇచ్చి ఉత్తమ కళాకారిణిగా పేరు సాధించాలనేది నా లక్ష్యం. ప్రోత్సహిస్తున్న అమ్మానాన్నలు, ఉపాధ్యాయులు, గురువులకు కృతజ్ఞతలు.

**ఆకట్టుకున్న ఎం.వైనవి కూచిపూడి నృత్యం**

భారతదేశంలోని ఆరు శాస్త్రీయ నృత్య శైలులలో ఒకటైన కూచిపూడి నృత్యాన్ని ప్రోత్సహిస్తూ కుప్పం పట్టణంలోని సుజ్ఞానంద ఆశ్రమంలో నుపుర నృత్యార్పణ కూచిపూడి ఆర్ట్ అకాడమీ నాట్య గురువులు ఉదయ్ కాంత్, కల్పన దేవిల ఆధ్వర్యంలో 3 రోజుల నిర్వహించిన డ్యాన్స్ వర్క్ షాప్‌లో ఎం.వైనవి కూచిపూడి నృత్యం అందరిని ఆకట్టుకొంది. కుప్పం పట్టణానికి చెందిన కె.మురళీ, ఎం.చైత్రల కుమార్తె ఎం.వైనవి కుప్పం మోంట్‌ఫోర్ట్ స్కూల్లో 8వ తరగతి చదువుతోంది. చిన్నప్పటి నుంచి నాట్యం అంటే ఇష్టంతో కూచిపూడి నృత్యంలో ఆరు సంవత్సరాలు నుండి సాధన చేస్తూ జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి కూచిపూడి నృత్య ప్రదర్శనలో పాల్గొని అనేక బహుమతులు పొంది అందరిని ఆకట్టుకొంది. అంతే కాకుండా కుప్పంలో నిర్వహించిన 3 రోజుల డ్యాన్స్ వర్క్‌షాప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతి సాధించింది. రమణీయం ఆ నాట్యం. రసమయం ఆ చిన్నారుల నృత్యం. అత్యంత రసరమ్య మధురంగా సాగిన కూచిపూడి నృత్య ప్రదర్శన చూపరులను కట్టిపడేసింది.



# అడవిజంతువులను రక్షించేందుకు అన్ని శాఖలు సమన్వయంగా పని చేయాలి

- కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్
- ఎమ్మెల్యే పులివర్తి నాని
- జిల్లా అటవీ అధికారి పి. వివేక్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లాలో జరుగుతున్న మానవలు–ఏనుగుల మధ్య సంఘర్షణలను తగ్గించేందుకు వివిధ విభాగాల మధ్య వర్చువల్ కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం శనివారం నిర్వహించారు. అందులో కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి నాని తదితర అధికారులు హాజరయ్యారు. ఈ మావేశంలో ప్రధానంగా పలు అంశాలపై చర్చించి చర్యలకు మార్గదర్శకాలు సూచించారు. జిల్లా అటవీ శాఖ అధికారి, తిరుపతి ,ఉప ముఖ్యమంత్రి వారి ఆదేశాల మేరకు ఒక ప్రత్యేక ఏనుగు టాస్క్ ఫోర్స్ ఏర్పాటుతో తిరుపతిలో ఒక మానిటరింగ్ సెల్ ఏర్పడింది. ETF ద్వారా పంచాయతీ కార్యదర్శులకు అతి ప్రమాదకరమైన రెవెన్యూ గ్రామాలకు సంబంధించిన ఏనుగుల చలనాల సమాచారం తక్షణమే చేరే విధంగా పరికరాలు ఏర్పడతాయి. కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, డీఎఫ్ఓ కార్యాలయంలో కలిపి మూడు కంట్రోల్ రూంలు ( నియంత్రణ గదులు) ఏర్పాటు చేయబడతాయి. ఈ టాస్క్ ఫోర్స్‌కు నోడల్ అధికారి నేతృత్వం వహించగా, డీఎఫ్ఓ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. చినగొట్టిగల్లు మండలంలోని 30 గ్రామాల్లో ఏనుగు–మనిషి సంఘర్షణలు తీవ్రమైనవిగా నమోదు అయ్యాయి. ఇటీవలి కాలంలో కూడా పలు సంఘటనలు నమోదయ్యాయి. 25.04.2025న కొత్తపల్లి గ్రామంలో ఒక ప్రాణాంతక ఘటన చోటుచేసుకుంది. ఏనుగులపై రాళ్లతో దాడిచేయడం వంటి చర్యలు నమోదు అయ్యాయి. పోలీసు సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు సంఘటన స్థలాల్లో తప్పనిసరిగా ఉండాలి. నీటి వనరుల సమీపంలో ఏనుగుల సంచారం అధికంగా ఉండే ప్రదేశాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలి. సరిహద్దు గ్రామాల వాసులు అప్రమత్తంగా ఉండాలి, ఎందుకంటే ఏనుగులు ఉగ్రరూపం పొందే అవకాశం ఉంది.ఏనుగు సంఘటనల సమయంలో అశాంతికర గుంపులను నియంత్రించడానికి అటవీ శాఖకు పోలీసు పంచాయతీ అధికారుల సహకారం అవసరం. ఏనుగులను గమనించిన వెంటనే పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులకు తక్షణ సమాచారం అందించాలి.



ఇప్పటి వరకు దాదాపు రూ. 40 లక్షలు బాధితులకు పరిహారం చెల్లింపు పెండింగ్‌లో ఉంది.కిందకువేలాడే విద్యుత్ వైర్లు పైకి కట్టాలి, అలాగే పొలాల కంచెలకు విద్యుత్ కనెక్షన్ ఖచ్చితంగా తొలగించాలి
మామండూరు ప్రాంతంలో రైలు ప్రమాదాలు నివారించేందుకు రాత్రి సమయాల్లో రైళ్ల వేగాన్ని తగ్గించేందుకు రైల్వే శాఖతో సమన్వయం అవసరం.తక్కువ ఎత్తులో ఉండే విద్యుత్ తీగలను ఎత్తు చేయాలి ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ ఏర్పాటు చేయాలి. రిజర్వ్ అటవీ ప్రాంతాల్లో ఏనుగుల నుండి రక్షణ కల్పించే గోతులను శుభ్రపరచడం ఎమ్‌జీఎన్ఆర్ఈజీ ద్వారా పంచాయతీరాజ్ శాఖ నిర్వహించాలి. అనంతరం పులివర్తి నాని మాట్లాడుతూ ఏనుగుల మందలను సమర్థవంతంగా నియంత్రించేందుకు చిత్తూరు, తిరుపతి జిల్లాలోని శిక్షణ పొందిన ట్రాకర్లను నియమించాలని సూచించారు. సంఘర్షణ పరిష్కార ప్రతిస్పందనను మెరుగుపర్చేందుకు అదనపు ట్రాకర్లను నియమించాలన్న సిఫార్సు చేశారు. పంట నష్టానికి సంబంధించి పరిహారాన్ని సకాలంలో మంజూరు చేయాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు.

3. జిల్లా కలెక్టర్, తిరుపతి మాట్లాడుతూ

పెండింగ్‌లో ఉన్న పరిహార కేసులన్నీ క్లియరెన్స్ కోసం తక్షణమే కలెక్టర్ కార్యాలయానికి నివేదించాలని ఆదేశించారు.

మానవ-ఏనుగు సంఘర్షణలను తగ్గించడానికి అడవిజంతువులను రక్షించేందుకు అన్ని శాఖలు సమన్వయంగా పని చేయాలని హెచ్చరించారు.

తిరుపతి %=ణూ% ని, అత్యధిక సంఘర్షణ గ్రామాల్లో ఉన్న సంబంధిత శాఖల సిబ్బందితో వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి, వేగంగా సమాచారం పంచుకునేలా చేయమని ఆదేశించారు.విద్యుత్ లైన్లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు అటవీ శాఖతో కలసి పనిచేయాలని APSPDCL సూపరింటెండింగ్ ఇంజినీరుకు ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి రెవెన్యూ డివిజనల్ అధికారి, జిల్లా ప్రణాళికాధికారి, ఏపీఎస్పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్, తిరుపతి ఉప-విభాగ అటవీ అధికారి, చినగొట్టిగల్లు , చంద్రగిరి మండలాల తహసీల్దార్లు, సహాయక సిబ్బంది, చినగొట్టిగల్లు , చంద్రగిరి మండలాల ఎంపీడీఓలు, సహాయక సిబ్బంది, భాకరపేట్, పనపాకం, తిరుపతి డబ్ల్యుఎల్ఎం యాంటీ-పోచింగ్ యూనిట్లలోని ఎఫ్ఆర్ఓలు వారి సిబ్బంది పాల్గొన్నారు

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ట్రాన్స్ ఫార్మర్లు ప్రారంభోత్సవం



**పలమనేరు మేజర్‌న్యూస్:** గంగవరం మండలంలోని కీలపట్ల గ్రామంలో విద్యుత్ వినియోగదారులకు ప్రజలకు తెలియజేయడమేమనగా ఆదివారం ఉదయం 8.30–9.30 గంటల మధ్య ఆర్ ఓ ఎస్ ఎస్ స్కీం ద్వారా కీలపట్ల గ్రామంలో 2 లుక్ అదనపు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడం గ్రామంలోని మాదవీధుల్లో అదనపు పోల్స్ వేసి లో లెవెల్ లీనేస్ రెక్టిఫికేషన్ పనులు పూర్తి అయిన సందర్భంగా పలమనేరు నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్ అమర్నాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగునని ఏ డి ఈ చిన్నప్ప తెలిపారు. కావున పలమనేరు ప్రజా ప్రతినిధులు, వినియోగదారులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పారిశుధ్యం తాగునీటి సరఫరా ప్రత్యేక శ్రద్ధ చూపాలి




**నాయుడుపేట,మేజర్ న్యూస్:** వేసవిని దృష్టిలో ఉంచుకుని నాయుడుపేట మండలంలోని 19 పంచాయతీల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం తాగునీటి సరఫరా చేయడం పై అధికారులు ప్రత్యేక సదస్సుపాలని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు. శనివారం నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడారు.అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పలు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరు కాకపోవడం పై ఆమె అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులందరూ సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట జడ్పిటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డి, ఎంపీడీవో కే సురేష్ బాబు, పలువురు అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఓసూరమ్మ కొలుపుకు రూ.1 లక్ష విరాళం ఇచ్చిన ఎమ్మెల్యే డా.నెలవల

**నాయుడుపేట,మేజర్ న్యూస్:** నాయుడుపేట మండలంలోని భీమవరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ఓసూరమ్మ తల్లి కొలుపు నిర్వహించేందుకు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఒక లక్ష రూపాయలు విరాళంగా భీమవరం గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.భీమవరం గ్రామ దేవత ఓ సూరమ్మ తల్లి కొలుపు అత్యంత వైభవంగా,భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనం బేటి విజయభాస్కర్ రెడ్డి,నాయకులు పి సుబ్రహ్మణ్యం రెడ్డి,పసల గంగా ప్రసాద్, గోను బాబు, తుపాకుల కన్నెమ్మ,తదితరులు పాల్గొన్నారు.



## ఏపీపీఎస్సీ గ్రూప్-1, మెయిన్స్ రాత పరీక్ష కు 68.39 శాతం హాజరు

1 ఏపీపీఎస్సీ గ్రూప్-1, మెయిన్స్ రాత పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శనివారం ఉదయం ఏపీపీఎస్సీ గ్రూప్-1, మెయిన్స్ రాత పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ఎటువంటి అవకతవకలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలను నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపీపీఎస్సీ గ్రూప్-1, మెయిన్స్ రాత పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగాలని, అలాగే పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరం, త్రాగునీరు, మౌలిక సదుపాయాలు ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి ఎండల దృష్ట్యా పరీక్షలు రాసే విద్యార్థులు అస్వస్థకు గురికాకుండా తక్షణం వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావులేకుండా పగడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని పరీక్షల నిర్వహణ సిబ్బందికి కలెక్టర్ సూచించారు. జిల్లాలో నేటి నుండి ప్రారంభమైన ఏపీపీఎస్సీ గ్రూప్-1, మెయిన్స్ రాత పరీక్షలకు మొత్తం 911 మంది అభ్యర్థులకు గాను 623(68.39) మంది అభ్యర్థులు హాజరయ్యారని, 288 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

## ఎంపీడీవో కార్యాలయంలో మజ్జిగ చలివేంద్ర ప్రారంభం

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశం సందర్భంగా ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.ప్రస్తుత వేసవి దృష్ట్యా మండలంలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట జడ్పిటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డి, ఎంపీడీవో కె.సురేష్ బాబు, పలువురు అధికారులు,ఎంపీటీసీలు,కార్యదర్శులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.




## నిరుద్యోగ యువత కోసం మెగా జాబ్ మేళా పోస్టర్లు ఆవిష్కరించిన కలెక్టర్

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** శనివారం సాయంత్రం స్థానిక వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మెగా జాబ్ మేళా పోస్టర్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ, సంబంధిత అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆధ్వర్యంలో 08-05-2025 తేదీన అనగా గురువారం తిరుపతి లోని గీతం స్కూల్, భవాని నగర్ సర్కిల్ నందు జరగబోయే మెగా జాబ్ మేళా కొరకు చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువత కోసం శ్రీ సిటీ, మేనకూరు సెజ్ , ఈఎంసి క్లస్టర్, తిరుపతి, బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలోని 16 బహుళ జాతీయ కంపెనీలలో 700 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడుతున్నాయని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమా ఏదైనా డిగ్రీలో లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ మెగాజాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు క్రింద తెలుపబడిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెనని తెలిపారు.




రిజిస్ట్రేషన్ లింకు: https://naipunyam.ap.gov.in/user-registration రిజిస్ట్రేషన్ కోసం చివరి తేదీ 07-05-2025. స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా కలదు.

ఇతర వివరాలకు సంప్రదించండి: 8143576866,9177508279, 9988853335.(కాల్ సెంటర్)గమనిక: మెగా జాబ్ మేళాకు( ఇంటర్వ్యూలకు) హాజరయ్యే యువతి యువకులు పైన ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింకులో ఆధార్ ఓటిపి తో ట్రైనీ (%ఱతీుఱఅవవ =వస్తుఱర్‌తీశ్‌అశీఅ%) రిజిస్ట్రేషన్ చేసుకొని మీ ప్రొఫైల్ లాగిన్ అయ్యి అన్ని కంపెనీలకు అప్లై చేసుకుని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆర్. లోకనాథం, ప్రాజెక్ట్ డైరెక్టర్ డి ఆర్ డి ఏ, టి .ఎన్ .శోభన్ బాబు, జనరల్ మేనేజర్ డిఐసి పి. సుధాకర్, జెడ్ ఎమ్ ఏపిఐఐసి విజయ్ భారత్ రెడ్డి, డిడి సోషల్ వెల్ఫేర్ విక్రమ్ కుమార్ రెడ్డి, జిల్లా అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 8,9 తేదీల్లో తుడా టవర్స్ వాణిజ్య గదుల వేలం క్రమపద్ధతిలో నిర్వహించండి : కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** మే 8,9, తేదీల్లో ఈ-వేలం ద్వారా తుడా టవర్స్ వాణిజ్య గదుల విక్రయాన్ని క్రమపద్ధతిలో నిర్వహించాలని తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలోని అన్నమయ్య కూడలి వద్ద నిర్మాణంలో ఉన్న తుడా టవర్స్ ను శనివారం ఉదయం అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తిరుపతిలోని అన్నమయ్య కూడలి వద్ద 3.60 ఎకరాల స్థలంలో %+%ం13 అంతస్తులతో ప్రతిష్టాత్మకంగా "తుడా టవర్స్" నిర్మిస్తున్నామని అన్నారు. ఇందులో నివాసయోగ్యమైన గదులకు ఈ-వేలం నిర్వహించి విక్రయించడం జరిగిందని తెలిపారు. తుడా టవర్స్ గ్రౌండ్ ఫ్లోర్ (10 గదులు), మొదటి అంతస్తు (21 గదులు)లోని వాణిజ్య గదులను మే 8, 9 తేదిలలో ఈ-వేలం ద్వారా విక్రయించనున్నామని అన్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. వాణిజ్యపు గదులు 2000 నుండి 9000 చదరపు అడుగుల విస్తీర్ణముతో నగర వాణిజ్య సముదాయములకు అత్యంత అనువైనదిగా నిర్మించమని అన్నారు. వివరముల కొరకు తుడా కార్యాలయము, తుడా టవర్స్ వెబ్సైట్లు www.tudatowers.in/www.tudaap.in సంప్రదించాలని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈ.ఈ.రవీంద్ర, డి.ఈ. భాషా, తదితరులు ఉన్నారు.

## విద్యుత్ అధికారులు సేవలు భేష్ : ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

**బీడీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించిన**
**ఎమ్మెల్యే విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం**
**- విద్యుత్ సమస్యల పరిష్కారంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**
**- నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో రూ 88 లక్షలతో 18 ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు**
**- రైతు బంధావుడిగా సీఎం చంద్రబాబు పేరు గడించారు**
**- విద్యుత్ సమస్యలై అధికారులు సత్వారమే స్పందించడం అభినందనీయం**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** విద్యుత్ సమస్యల పరిష్కారంలో విద్యుత్‌శాఖ అధికారులు అందిస్తున్న సేవలు అభినందనీయమని సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. నాయుడుపేటలోని బీడీ కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను ఎమ్మెల్యే విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, విద్యుత్ శాఖ ఈఈ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యుత్ సమస్యపై పట్టించుకోకుంటే కూటమి ప్రభుత్వం విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని ఈ క్రమంలోనే నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ సమస్యలను పరిష్కరించేలా సుమారు రూ 88 లక్షలతో నూతనంగా 18 ట్రాన్స్ఫార్మర్లు 11 కేవీ ఫీడర్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, నాయకులు నెలవల రాజేష్, పసల గంగాప్రసాద్, మైలారి రాజశేఖర్, చంద్రశేఖర్‌రెడ్డి, గూడూరు సుధీర్‌రెడ్డి, విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ద్రౌపతి అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్

**కార్వేటినగరం మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండలం అమ్మపల్లి గ్రామం నందు శ్రీ ద్రౌపతి దేవి సమేత శ్రీ ధర్మరాజుల వారి 31వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ మరియు జీడీ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి నాయకులు ఆలయ కమిటీ సభ్యులు అభిమానులు పాల్గొన్నారు.

## సి ఎస్ ఐ చర్చి కల్వారి మౌంట్ అభివృద్ధికి కృషి చేస్తా ఎమ్మెల్యే డాక్టర్ థామస్

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం చిన్న తయ్యూరు కల్వరి మౌంట్ ఫ్యామిలీ ఫెస్టివల్ శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కల్వరి మౌంట్ ఉత్సవంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ ఈ చర్చికి రావడానికి దారి సరిగా లేదు మొదటగా ఇక్కడికి సిమెంటు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాను ఈ కల్వరి మౌంట్ ఫ్యామిలీ ఫెస్టివల్ ఉత్సవానికి ఏ అవసరం వచ్చినా నేను వాటిని పరిష్కరిస్తాను అలాగే కల్వరి మౌంట్ లో పొజిషన్ సర్టిఫికేట్ తీసి ఇచ్చే బాధ్యత నాదే అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు అలాగే ఇక్కడ ఇంతమంది పాస్టర్లను వారి కుటుంబ సభ్యులను కల్వరి మౌంట్ లో కలవడం నాకెంతో సంతోషంగా ఉందని తెలియజేశారు అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సుమారు 5000 మంది క్రైస్తవులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డీఎస్ సౌందర్య పాండియన్ పాస్టర్ మాథ్యూ, పాస్టర్ అన్నుదాస్ వినోద్ కుమార్, ఏసుమణి,వినయ్, జాన్ సాల్మన్ యేసు రత్నం సతీష్ సురేష్ యాకోబ్ పరదేశి ప్రకాష్ ఉపదేశకులు పాల్గొన్నారు.



## నేడు జరగనున్న నీట్ పరీక్ష నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

**- ఎస్పీ వి. హార్షవర్ధన్ రాజు**



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లాలోని నీట్ ఎగ్జామ్స్ కేంద్రాలు తిరుపతి లో 9 సెంటర్లు, గూడూరు లో 1 సెంటర్ మొత్తం 10 సెంటర్లు పరీక్షలు జరుగుతాయి. ప్రతి సెంటర్ వద్ద కట్టుదిట్టమైన పోలీసు భద్రత ఏర్పాటు చేశామని.తిరుపతి జిల్లా లో పది సెంటర్లలో 4, 489 మంది విద్యార్థులు రేపు నీట్ హాజరవుతున్నారన్నారు.
మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ఆఫ్ లైన్‌లో విధానంలో పరీక్ష వ్రాయనున్నారు. ప్రతి పరీక్ష సెంటర్ వద్ద డిఎఫ్ ఎమ్ డిలు, హెచ్ ఎఫ్ ఎండిలు (మెటల్ డిక్టటర్స్) లను ఏర్పాటుచేశారు.పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 %దీచీూ% సెక్షన్ విధించి, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులు మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి లేదని , పకడ్బందీ భద్రత ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ అన్నారు.

## కత్తులతో యుద్ధం చేసే కాలం పోవాలి.. కలం తో యుద్ధం చేసే కాలం రావాలి

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** కత్తులతో యుద్ధం చేసే కాలం పోవాలి కలంతో యుద్ధం చేసే కాలం రావాలి అని జీడి నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తిరుమల అన్నారు శనివారం ఎస్ఆర్ పురం మండలం లో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు అలాగే ఎస్ఆర్ పురం అటవీ ప్రాంతంలో వల్లెమ్మ అనే మహిళకు కుమార్తె కలదు ఆమె నలుగురు పిల్లలను వల్లెమ్మ దగ్గర వదిలి ఎక్కడికో వెళ్లిపోయింది ఆ నలుగురు పిల్లలు వల్లెమ్మ అవ్వ దగ్గర పెరుగుతున్నారు వారికి కూడు గుడ్డ లేక నిరుపేదరికంలో అడవిలో జీవిస్తున్నారు అలాంటి పేదరిక కుటుంబాన్ని ఏపీయూడబ్ల్యూజే జీడి నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ మీడియా ఆధ్వర్యంలో 20 కేజీల బియ్యం బస్తా 20 రకాల ఇంటి సరుకులను వారికి అందించడం జరిగింది... అనంతరం ఆ పేదరికంలో ఉన్న వల్లెమ్మకు కార్వేటినగరం మండలం సాక్షి రిపోర్టర్ రాజా కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయప్రకాష్ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఎంజీఆర్ సంయుక్త కార్యదర్శి రాజయ్య ట్రెజరర్ నరేష్ ఈసీ మెంబర్ మహేంద్రన్ సతీష్ మునికృష్ణ పాల్గొన్నారు.



## మండల ఆర్టిఐ అధ్యక్షులుగా జే సురేంద్ర

**బంగారుపాలెం మేజర్ న్యూస్ :**
మండల పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి శనివారం విడుదల చేసిన బంగారు పాల్యం మండల వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకంలో మండల ఆర్టిఐ అధ్యక్షులుగా నన్ను జే సురేంద్ర నన్ను నియమించినందుకు జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాజీ మంత్రి, పుంగనూరు శాసనసభ్యులు పెద్ది రెడ్డి రామచంద్ర రెడ్డికి ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు మరియు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ భూమన కరుణాకర రెడ్డీ కి పూతలపట్టు నియోజక వర్గం మాజీ శాసనసభ్యులు సమన్వయకర్త సునిల్ కుమార్ కి బంగారుపాలెంమండల కన్వీనర్ పాలేరు రామచంద్ర రెడ్డి , మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు, రాష్ట్ర పాల ఏకిరి అధ్యక్షులు కుమార్ రాజా మండల, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ సెక్రెటరీ శిరీష్ రెడ్డి నాకు ఈ పదవి అవకాశం నకు సహకరించిన రాష్ట్రంలోని జిల్లాలోని నియోజకవర్గంలోని మండలంలోని గ్రామపంచాయతీలోని సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రజాప్రతినిధులకు కార్యకర్తలకు అభిమానులకు మహిళ లు కు అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు పార్టీ కార్యకర్తలకు నా కృతజ్ఞతలు. నా పైన అపార అభిమానం తో నమ్మకం తో నాకు ఈ పదవీ ఇచ్చిందుకు రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు ను తూచ తప్పకండా పార్టీ ఆదేశాల అనుసారం నిత్యము అను నిత్యము పార్టీ కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు అందుబాటులో ఉండి వారి యొక్క సమస్యల ను సానుకూలంగా పరిష్కరించి ఎల్లవేళలా పార్టీ కార్యక్రమాలకు అందుబాటులో ఉండి వారి యొక్క నియ నియమాలు నుపాటిస్తూ పార్టీలో అందరిని కలుపుకొని పోయి వారితో వినయ విధేయ లు తో పనిచేస్తూ పార్టీ కార్యకర్తలకు ఏళ్ల వేళల అందుబాటు లో ఉంటాను అని తెలియపరుస్తూ, పార్టి నాకు ఇచ్చిన ఈ బాధ్యత ను సక్రమంగా నిర్వర్తిస్తాను అని కృతజ్ఞతలు తో పనిచేస్తానని తెలిపారు.